గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 7 • సంచిక 7 • అక్టోబర్ 2024 • వెల: రు.18/-

# తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

## భావనలు



## కారణాలను తెలుసుకుందాం

ప్రత్యేక సంచిక

హార్దిక
విజయదశమి
మరియు
దీపావళి
శుభాకాంక్షలు

Power of Trust
India's Most Trusted Dhoti Brand

RAMRAJ ©

# LITTLE STARS®

## KIDS DHOTIS • SHIRTS



SCAN QR CODE FOR STORE LOCATION



గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

**ఏది జరిగినప్పటికీ వేదనతో కృంగిపోకుండా
దానికి తగిన కారణాన్ని వెదికి, గ్రహించి
ఖచ్చితంగా జీవించేందుకు దారిని చూపించే**

# కారణాలను తెలుసుకుందాం
## ప్రత్యేక సంచిక

**అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని మీకు
అందించడాన్ని గౌరవప్రదంగా భావిస్తున్నాము.**

# గౌరవనీయులకు...

**నమస్కారం.**

‘మన జీవితంలో జరుగుతుండే విషయాలన్నింటికీ వెనుక ఏదో ఒక కారణం ఉంటుంది’ అనే విషయాన్ని అర్థం చేసుకుంటే ఎటువంటి సమస్యనైనా మనం సహజసిద్ధంగా ఎదుర్కోగలమనేది నిజం. ‘ఇది ఎందుకోసం?’ అనే ప్రశ్న ఎదురైనట్లయితే, అందుకు తగిన కారణాన్ని మనం వెదికేందుకు కుదురుతుంది. అటువంటి ప్రశ్న తలెత్తకపోయినట్లయితే, ఇతరులు చేస్తుండేవాటిని చూస్తూ, వాటిని అలాగే చేస్తుండే ఒక పనిని, ఎటువంటి ఆలోచన లేకుండా నకలు తీస్తుండే యంత్రం లాగ మారిపోతుంటాము. అది మనకు మంచిది కాదు, దేశానికి కూడ మంచిది కాదు, ఈ సమాజానికీ మంచిది కాదు.

ఐరోపాఖండ దేశాలలో మేకలను మేపడం ప్రధానమైన వృత్తి. ఆ దేశాలలో విశాలమైన గడ్డిమైదానాలు అధికంగా ఉండటం వలన, గ్రామాలలో ఉంటూ మేకలను పెంచడమనేది ప్రధాన ఉద్యోగ అవకాశం. అందుకే పలువురు ఆ వృత్తిని కొనసాగిస్తూ, తమ జీవితాలను నెట్టుకొస్తుంటారనేది ప్రత్యక్ష సాక్ష్యం.

అక్కడ ఓ కొండపైనున్న గ్రామంలో వేలసంఖ్యలో మేకలు గడ్డిని మేస్తున్నాయి. ఆ మందలోనున్న ఓ మేక, ఎప్పుడూ మిగతా మేకల కంటే విభిన్నంగా ప్రవర్తిస్తుంటుంది. ఆ మేక కొండ శిఖరాగ్రానికి చేరుకుని, ప్రక్కనేవున్న ఇంకొక కొండచరియ పైకి దూకాలని ప్రయత్నించింది. కానీ, ఆ దూరాన్ని సరిగ్గా గణించలేక, లక్ష్యాన్ని చేరుకోలేకపోవడం వలన, ఆ మేక కొండశిఖరాగ్రంపైనుంచి కిందకు పడి చనిపోయింది. ఆ దృశ్యాన్ని చూస్తోన్న మిగతా మేకలన్నీ ఆ విషయాన్ని ఏ మాత్రం గ్రహించకుండా, అదేవిధముగా ఆ కొండశిఖరాగ్రం నుంచి ఇంకొక కొండచరియపైకి దూకేందుకు ప్రయత్నిస్తూ, వరుసగా కింద పడిపోయి ప్రాణాలను కోల్పోయాయి.

ఈవిధంగా 1500 లకు పైగా మేకలు, కొండపైనుంచి దూకుతూ చనిపోవడానికి కారణం ఏమిటనే విషయమై జంతుశాస్త్రవేత్తలకు అర్థంగాక పోవడంతో ఆ విషయమై పరిశోధనలు చేశారు. ఆ పరిశోధనల ద్వారా ‘మేకలమంద నడవడిక’ (Herd Behaviour) అనే విషయాన్ని కనిపెట్టారు. ఆ విషయమై మరిన్ని పరిశోధనలను చేసేందుకు ఈ ‘మేకల



మంద నడవడిక' ముఖ్యమైన కారణం. ఎక్కువమంది మనుషులు తమ జీవితంలో అనుసరిస్తుండే నమ్మకాలు, ఆహారం, దుస్తులు, ఆలోచనలు అంటూ అన్నింటిలో 'మేకలమంద నడవడిక' ఉన్నట్లుగా, తగిన ఆధారాలతో శాస్త్రవేత్తలు నిరూపించారు.

మన గ్రామాలలో ఈ మేకలమంద నడవడికకు సంబంధించి ఒక చిక్కుప్రశ్నే ఉంది. ఒకచోట 30 మేకలు బంధించబడ్డాయి. ఆ మందలో ఒకే ఒక మేక మాత్రం కంచెను దాటుకుని బయటకు వచ్చేసింది. 'ఇప్పుడు లోపల ఎన్ని మేకలు ఉంటాయి?'అని అడిగితే, చదువుకున్నవారు లెక్కలు వేసి, సరిగ్గా '29 మేకలు ఉంటాయి'అని చెబుతారు. అయితే ఏమాత్రం చదువుకోని, మేకల ప్రవర్తనను గురించి తెలిసిన గ్రామీణులు మాత్రం, 'కంచెలోపల ఒక్క మేక కూడ ఉండదు'అని చెబుతారు. ఒక మేక కంచెను దాటగానే, దాని వెనుకనే మిగతా మేకలు కూడ ఆవిధంగానే దూకుతూ వెళ్ళిపోతాయనే విషయం వారికి స్పష్టంగా తెలుసు.

కారణం తెలియకుండా మనం చేస్తుండే పనులు, దాని యొక్క నిజమైన లక్ష్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చేస్తుంటాయి. ఒక ఆశ్రమములో గురువు, శిష్యులకు విద్యాబోధన చేస్తున్నాడు. ఆయన పాఠాన్ని చెబుతున్నప్పుడు, ఆ ఆశ్రమంలో పెరుగుతోన్న ఒక పిల్లి అటుఇటు తిరుగుతూ గొడవ గొడవ చేయసాగింది. దానిని పట్టుకుని బయట దూరంగా వదిలేసి వచ్చినప్పటికీ, మరలా ఆశ్రమంలోకి చేరుకుని అరుస్తూ గొడవ చేయసాగింది. తత్ఫలితంగా శిష్యుల ఏకాగ్రతకు భంగం కలుగుతోందని గ్రహించిన గురువు, ఆ పిల్లిని బోధన మొదలయ్యేందుకు ముందు, బయట ఒక స్తంభానికి కట్టివేయమని చెప్పాడు. గురువు ఆనతి ప్రకారం, బోధన మొదలయ్యేందుకు ముందుగానే, ఆ శిష్యులలో ఎవరో ఒకరు దానిని తీసుకెళ్ళి బయటనున్న స్తంభానికి కట్టివేయడం ఒక అలవాటుగా మారిపోయింది. ఆవిధంగా గురువు ఆనతిని తప్పక పాటిస్తుండేవారు.

ఆయన దగ్గర విద్యను అభ్యసించిన శిష్యులను వేరే గ్రామాలకు పంపించి విద్యాబోధన చేయమని ఆ గురువు ఆనతులు ఇస్తుంటాడు. ఆవిధంగా ఆయన దగ్గర శిక్షణ పొందిన శిష్యులు పలు గ్రామాలకు వెళ్ళి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నప్పుడు, ఏమాత్రం మరచిపోకుండా ఎక్కడినుంచైనా, ఒక పిల్లిని పట్టుకుని వచ్చి, అక్కడున్న స్తంభానికి కట్టివేసిన పిదపే తరగతులను నిర్వహిస్తుంటారు. తమ గురువు ఆశ్రమంలో అలవాటైపోయిన ఒక విషయం అంటూ ఓ హాస్యకథ ఉంది.

ఎండతీవ్రత గురించి పెద్దగా తెలియని శ్వేతజాతీయులు, మంచు వర్షాలు కురుస్తుండే గ్రామాలలో జీవిస్తుండేవారు, తమ పిల్లలకు, 'రెయిన్ రెయిన్ గో అవే'అనే పాట పాడటం నేర్పించారు. వానలు అంతగా కురవకుండా, మంచినీళ్ళకు అల్లాడుతుండే మనదేశంలో, ఆంగ్లేయులు, వాళ్ళ దేశం యొక్క వాతావరణ పరిస్థితులకు తగినవిధంగా పాడుకున్న పాటను, ఇక్కడ మన పిల్లలు పాడుతున్నారు. అదేవిధంగా కాలానికి తగినవిధంగా ఏమాత్రం పొంతనలేని, అనవసరమైన విషయాలను అలాగే అనుసరిస్తుండేవారి సంఖ్య అధికమే. ఏ ఒక్క విషయానికి సంబంధించినది అయినప్పటికీ, అందుకు తగిన కారణాన్ని వెదికి, కార్యనిర్వహణ చేసినట్లయితే, ఈవిధమైన తప్పులు జరుగవు.

పూజ్యశ్రీ వేదాద్రి మహర్షిగారు, ఒకసారి యోగాభ్యాస శిక్షణను నేర్పిస్తున్నప్పుడు, ఆయన వదనానికి ఎదురుగా ఒక ఈగ ఎగురుతూ ఇబ్బందులను కలిగించడం మొదలుపెట్టింది. యోగాభ్యాసాలను గురించి చెబుతూనే, చేతులను ఆడిస్తూ ఈగను తరుమగొట్టారు. ఆయన ఆవిధంగా చేతులను ఆడించడాన్ని చూసినవాళ్ళందరూ అలాగే చేతులను ఆడించసాగారు. ఆ దృశ్యాన్ని చూసిన పూజ్యశ్రీ వేదాద్రి మహర్షి గారు ''నేను ఈగను తరిమేందుకు ఆవిధంగా చేతులను ఆడించాను. అది యోగాభ్యాసం కాదు''అని నవ్వుతూ వివరించారు. ఆ విషయాన్ని ఆయన వివరించకపోయినట్లయితే, ఈగను తరుమగొట్టేందుకు చేతులాడించినది కూడ యోగాభ్యాసంలో ఒక భాగమైపోయేది. అక్కడ శిక్షణ పొందినవారందరూ ఆవిధంగా చేయడాన్ని ఏమాత్రము మరచిపోకుండా క్రమశిక్షణతో చేయడమనేది జరుగుతుండేది. ఆలోచించడము, దానిని నెరవేర్చేందుకు పథకరచనతో కార్యనిర్వహణ చేయడం మానవజాతి ప్రత్యేకత.

చేనేత కార్మికుల జీవనాధారాన్ని మెరుగుపరచాలి, మన పారంపర్య వస్త్రమైన పంచెను రానున్న తరాలకు కూడ అందించాలనే కలలతో ప్రారంభించిన సంస్థ రామ్‌రాజ్ కాటన్. ఆ కలలను సాకారం చేసుకునేందుకు చేసిన నిరంతర కృషి, రామ్‌రాజ్ కాటన్ అభివృద్ధికి తోడ్పడింది. అలాగే, పంచెను ధరించి వెళ్ళిన నన్ను ఒక ఐదు నక్షత్రాల హోటల్లో అనుమతించకపోవడం వలన ఎదురైన అవమానం, కృషికి తగిన డబ్బులు అందక కష్టపడుతోన్న చేనేత కార్మికులపట్ల గల అభిమానం, రామ్‌రాజ్ కాటన్ సంస్థను ప్రోత్సహిస్తూ, అభివృద్ధి చెందేందుకు సాయపడింది.

మన పారంపర్య వస్త్రాన్ని గౌరవప్రదమైన వస్త్రంలాగ మార్చేయడాన్నే లక్ష్యంగా పెట్టుకుని, 40 సంవత్సరాలుగా రామ్‌రాజ్ కాటన్ తన విజయ పయనాన్ని కొనసాగిస్తోంది. ఒక్కొక్క పనికి దైవం ఒక కారణాన్ని తీర్చిదిద్ది పెడుతుందనేది నా ప్రగాఢ విశ్వాసం. రామ్‌రాజ్ కాటన్ యొక్క కార్యాచరణ ప్రణాళికలలో ఒక్కొక్కదానికి ఆ దైవం సాయమే ప్రక్కబలంగా ఉంటూ ముందుకు నడిపిస్తోంది.

మన ఆలోచనలు, పనులకు వెనుకనున్న కారణాలను గ్రహించినట్లయితే, పయనాన్ని విజయవంతంగా కొనసాగించవచ్చు. మీకు, మీ కుటుంబసభ్యులకు, మీ బంధుమిత్రులందరికీ హృదయపూర్వక విజయదశమి మరియు దీపావళి శుభాకాంక్షలు!


The Culturepreneur

**గురుకృప**
**మీ క్షేమాన్ని కోరుకుంటూ,**
**కె.ఆర్. నాగరాజన్**
**వ్యవస్థాపకులు - రామ్‌రాజ్ కాటన్**



# కారణాలను గ్రహించి జీవించుదాం!

మన జీవితంలో జరుగుతుండే అన్ని సంఘటనలకు ఏదో కారణం ఉంటుంది. అదేవిధంగా మన చుట్టూ జరుగుతోన్న విషయాలకు కూడ కొన్ని కారణాలు ఉంటుంటాయి. 'జీవితం యొక్క నిజమైన అర్థము ఏమిటి?' అనే ప్రశ్నకు అరిస్టాటిల్ ఒక వివరణ ఇచ్చాడు. 'ఈ ప్రపంచంలో అన్నీ మారుతూనేవుంటాయి. నిన్న ఉన్నట్లుగా ఏ ఒక్కటీ నేడు ఉండటం లేదు. నేడు ఉన్నట్లుగా ఏ ఒక్కటీ రేపు ఉండదు. మన జీవితంలో నిన్న జరిగినట్లుగా ఈరోజు జరగడం లేదు. అన్నింటికీ ఏదో ఒక అర్థం ఉంది' అని చెప్పాడు అరిస్టాటిల్.

ఆవిధంగా పలు కారణాలతో జరుగుతుండే విషయాలు, అప్పుడు మనం తీసుకునే నిర్ణయాలే, మనలను పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దుతూ ఉంటాయి. అవన్నీ ఎందుకు జరుగుతున్నాయనే విషయానికి సంబంధించి ఏడు కారణాలు ఉన్నాయి.

- కష్టాల నుంచి సంతోషాన్ని వెదుకుతూ ముందుకు కదిలేందుకు, అపజయాల నుంచి విజయం వైపుకు వెళ్ళేందుకు, సమస్యలకు తగిన పరిష్కారాలను వెదికి పట్టుకునే విషయాలను అవి నేర్పిస్తున్నాయి. దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పుడు లభించే అనుభవాలే మనకు పలువిధాలైన పాఠాలను బోధిస్తున్నాయి. ఎంతటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ దృఢచిత్తంతో ఉంటూ, వాటి నుంచి బయటపడే మనస్తత్వాన్ని పొందడమే మనకు ఎదురయ్యే సవాలు. సిమెంట్ కట్టడానికి ప్రారంభ దశలోనే నీళ్ళు పోసినట్లయితే, కరిగిపోతుంటుంది. అదేసమయంలో తడారిన తరువాత మరలా మరలా నీళ్ళను పోస్తున్నట్లయితే బలపడుతుంటుంది. ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటుండేవారి మనస్సు ఈవిధముగా గడ్డకడుతూ ఉంటుంది. అది భవిష్యత్తులో ఖచ్చితమైన నిర్ణయాలను తీసుకుంటూ పురోగమించేందుకు సాయపడుతుంటుంది. ఇంట్లో సమస్యలు, కార్యాలయంలో పోరాటం అంటూ ఒకే సమయంలో పలువిధాలైన సమస్యలను ఎదుర్కొంటుండే మనుషులు కృంగిపోవలసిన అవసరం లేదు. ఎటువంటి సమస్యనైనా ఆందోళన చెందకుండా ఎదుర్కొని, దానికి తగిన పరిష్కారాన్ని కనుగొనే మానసికబలం వారికి లభిస్తుంది.



'జరిగింది జరిగిపోయింది. దానిని మరచిపోయి పనులను చేయండి'అంటూ పెద్దలు స్వాంతన వచనాలను పలుకుతుంటారు. ఆ వాక్యాలలో ఒక గొప్ప నిజం దాగుంది. జరిగిన దానిని తలుచుకుంటూ ఒకమూల కూర్చుండిపోతుండేవారు, దాని నుంచి ఏమాత్రం బయటపడేందుకు కుదరదు. 'ఇది ఇలా జరగడానికి వెనుక ఏదో ఒక కారణం ఉంది'అంటూ మనస్సును సమాధానపరుస్తుండేవారు, త్వరగా దాని నుంచి బయటపడి సంతోషానందాలను వెదుకుతున్నారు. ఒక ఆత్మీయబంధం బ్రద్దలవుతోంది, ఎదురుచూసిన ఉద్యోగం దొరకడం లేదు, ఎదురుచూడనివిధంగా వ్యాపారంలో నష్టం ఎదురవుతోంది...ఈవిధంగా మన జీవితంలో సమస్యలకు కొదవే లేదుగా! ఆ సమయంలో 'ఈ ప్రపంచంలో నేనే దురదృష్టవంతుడను'అని భావిస్తూ, కృంగిపోతే దానినుంచి బయటపడేందుకు కుదరదు. 'జరిగింది జరిగిపోయింది. గతంలో ఇటువంటి సమస్యల నుంచి ఏవిధంగా బయటపడ్డాము? ఇప్పుడు ఎందుకు ఇలాగ జరుగుతోంది? భవిష్యత్తులో ఈవిధంగా జరుగకుండా ఉండేందుకు తగిన మార్గం ఏమిటి?'అంటూ ఆలోచించి చూడండి. ఆ యా సమస్యల నుంచి మీరు తప్పకుండా బయటపడతారు.

'అన్నింటికీ ఏదో ఒక కారణం ఉంటుంది' అని భావించడం మన మానసిక బలాన్ని కృంగదీస్తుంటుంది. శరీరంపై ఏర్పడే గాయం కొన్నాళ్ళకు తగ్గిపోయి, దానికి సంబంధించిన మచ్చ మాత్రమే ఉంటుంటుంది. కానీ, మనస్సులో ఎదుటివారు ఏర్పరుస్తుండే గాయాలు, అలాగే గాయాలలాగానే ఉండిపోతుంటాయి. ఎదుటివారు చేసిన ద్రోహాలను, వాళ్ళు చేసిన అవమానాలను మనస్సులో మోస్తూ, కోపావేశాలతో ఊగిపోతుంటాము. అది మనస్సును మాత్రమే కాదు, శరీరాన్ని కూడ బాధిస్తుంటుంది. కానీ, 'ఈవిధంగా ఈవిషయం జరుగడానికి వెనుక ఏదో ఒక కారణం ఉండొచ్చు'అని అనుకున్నట్లయితే, ఆ కారణంపైనిందారోపణ చేస్తూ ఉంటాము. మనుషులపైనున్న ద్వేషభావం తగ్గిపోతుంటుంది. చాలా లోతుకు పడిపోయినప్పుడే, చాలా ఎత్తుకు వెళ్ళాలనే భావన కలుగుతుంటుంది. ఆవిధంగా పైకి వచ్చేందుకైన మార్గాన్ని ఆ సమయంలో వెదకడం జరుగుతుంటుంది.

మనం ఎదురుచూడని ఒక దారుణమైన విషయము జరుగుతున్నప్పుడు, 'దీని వెనుక ఏదో ఒక కారణం ఉంది'అని అనుకుంటే మంచిది. ఆవిధంగా అనుకున్నప్పుడు, 'ఇది ఈ విధంగా జరుగకుండా ఉండేందుకు ఏమి మార్గం?'అని ఆలోచించడం జరుగుతుంటుంది. ఒక కలైడోస్కోప్‌ను త్రిప్పి త్రిప్పి చూస్తున్నప్పుడు వేర్వేరు ఆకృతులు కనిపించినట్లుగా, మనకు కొత్త కొత్త మార్గాలు కనిపిస్తుంటాయి. అందుకు సంబంధించి మనం ఆలోచించిన విషయాలు బలపడుతుంటాయి. మనలను మనమే అత్యుత్తమమైన మనిషిగా మార్చుకునేందుకు తగిన అవకాశం లభిస్తుంది. విసుగులు, ఏమరుపాటు భావనలు మాయమైపోతాయి.



అన్నీ సరిగ్గా ఉన్నంతవరకు ఒక వాహనము, దానిని నడిపే చోదకుని అదుపులో ఉంటుంది. ఏదో ఒక భాగము చెడిపోయి నట్లయితే, సదరు వాహనము తారుమారుగా వెళుతూ ప్రమాదానికి లోనయ్యే అవకాశం ఉంటుంది. మన జీవితాన్ని మన అదుపాజ్ఞలలో ఉంచుకోవాలని పలువురు ఆశిస్తుంటారు. అయితే అకస్మాత్తుగా ఎదురవుతుండే సమస్యలు వారి జీవితాలను తలక్రిందులు చేస్తుంటాయి. దారుణమైన రహదారులే ఒకరిని మంచి వాహనచోదకునిగా మార్చేయవచ్చు. అదే విధంగా మన జీవితంలో జరుగుతుండే ఎదురుచూడని సమస్యలే, నిప్పులే కాల్చి మెరగుదిద్దిన బంగారంలాగ మార్చేస్తుంటాయి.

యుద్ధంలో పాల్గొనని వ్యక్తి, ఒక గొప్ప వీరునిగా మారేందుకు కుదరదు. ఒక జలపాతంలాగ జీవితం పరుగులు పెడుతుంటే, అందులో ఎటువంటి భేదం కనిపించదు. అకస్మాత్తుగా ఒక సుడిగాలి, ఎదురుచూడని ఒక తుఫాను అంటూ అన్నింటికీ ఎదురొడ్డి నిలిచి పెరుగుతుండే చెట్టే బాగా పొడవుగా, దృఢంగా నిలబడుతుంటుంది. ఏవో కొన్ని కారణాల వలన మనం ఎదుర్కొంటుండే సమస్యలే మనకు భావోద్వేగపరంగా పరిపక్వతను కలిగిస్తుంటాయి.

మన చుట్టూ వుంటుండేవన్నీ ఒక ప్రత్యేకించిన కాలవ్యవధిలో నూతనత్వాన్ని పొందుతుంటాయి. మనం మాత్రం మారకుండావుంటే ఎలాగ? ఒక్కొక్కసారి మనలను మనం నూతనపరుచుకునేందుకు ఈ కారణాలే సాయపడుతుంటాయి. మన నమ్మకాలు, ఆలోచనలు, అనుభవసారం అంటూ అన్నింటినీ నూతన పరుచుకునేందుకు ఇవి మార్గదర్శకాలుగా ఉంటుంటాయి. మన గురించి మనస్సులో అంచనా వేసుకునే విధంగా చేస్తుంటాయి. మనం ఎదురుచూసేవిధంగా ఒక మంచి విషయం జరగనప్పుడు, మనము ఎదురుచూడని ఒక దారుణమైన విషయం జరుగుతున్నప్పుడు మనకు రెండు అవకాశాలే ఉంటుంటాయి. ఒకటి, ఈ లోకంలో వున్నవాళ్ళందరూ కూడబలుక్కుని నాకు ద్రోహాన్ని చేస్తూ, నన్ను మట్టికరిపించేందుకు ప్రయత్నిస్తున్నారనుకుంటూ గొణుగుతూ వ్యథాభరితులైపోతుండటం. రెండు, ఆ అనుభవాన్ని ఎదుర్కొని, దాని నుంచి పాఠాన్ని నేర్చుకుని విజయపథం దిశగా ముందుకు సాగడం.

మీరు ఏ అవకాశాన్ని ఎంపిక చేయబోతున్నారు? ●



## వేకువ త్వరలో వస్తుంది!

ఒక దారుణమైన సంఘటన జరిగినప్పుడు, 'దీని వెనుక ఏదో ఒక కారణం ఉన్నది' అనే భావనతో వెదికినప్పుడే, దానికి తగిన పరిష్కారం లభిస్తుంటుంది. సదరు క్లిష్టమైన తరుణాన్ని ఒక అవకాశంలాగ మార్చేసుకోవచ్చు. అక్కడక్కడ చుక్కలుగా ఉన్నవాటన్నిటినీ కలిపి ఒక ఆకారాన్ని రూపొందించడమనేది సుసాధ్యం. మంచి ఫలితాలను అందిస్తుందా లేక చెడు ఫలితాలను అందిస్తుందా అనే విషయాన్ని గురించి ఏమాత్రం తెలియని భవిష్యత్తు కాలాన్ని గురించి తలుచుకుంటూ వేదనపడటం కంటే, గతకాలపు అనుభవాల పాఠాలను తలచుకుని బేరీజు వేసుకోవడం మంచిది. విపరీతమైన బాధింపుకు లోనై కిందపడిపోతున్నప్పుడు, 'ఇంత కంటే కిందకు పడిపోయేందుకు అవకాశం లేదు. ఎలాగైనాసరే, పైకి చేరుకుంటాం' అనే ఆత్మవిశ్వాసాన్ని కలిగివుండాలి. వేకువజాముకు ముందు దట్టమైన చీకటిగా ఉంటుంటుంది. ఆ చీకటి విశదపరిచే సమాచారం, త్వరలో వేకువ వస్తుంది.



## కారణాన్ని చెప్పకుందాం!

మన జీవితంలో జరుగుతుండే పలు విషయాలకు ఏవేవో కొన్ని కారణాలు ఉండవచ్చు. మనం కూడ మన జీవితానికి ఒక కారణాన్ని చెబుదాము. ఒక వైద్యుడు, 'రోగుల ప్రాణాలను కాపాడేందుకే నేను జీవిస్తున్నాను' అంటూ తన జీవితానికి ఒక కారణాన్ని చెబుతుంటాడు. ప్రేక్షకులను నవ్వించడమే, ఒక హాస్యనటుని జీవితానికి సంబంధించిన ప్రధాన కారణం. ప్రజలను సన్మార్గంవైపుకు నడిపించడమే ఒక సన్యాసి యొక్క జీవితానికి తగిన కారణంలాగ ఉండొచ్చు. దేవుడిని ప్రార్థించడమే ఒక ఆధ్యాత్మిక చింతనాపరుని జీవితానికి సంబంధించిన కారణంలాగ ఉండొచ్చు. మీ జీవితానికి సంబంధించి ఒక ఉన్నతమైన కారణాన్ని చెప్పండి. అది మీ జీవితంలో మార్పుకు పునాది.



## అర్థవంతమైన కారణంలాగ ఉండేందుకు ప్రయత్నించండి!

ఈ ప్రపంచంలో ప్రకృతి యొక్క అద్భుతాలుగానున్న ఏ ఒక్కటీ స్వార్థపూరితంగా ఉండటం లేదు. ఒక నది, తను తీసుకున్న నీటిని, తనే త్రాగేయాలని అనుకోవడం లేదు. మట్టిని బలపరిచి, పంటలు చక్కగా పండేవిధంగా తోడ్పడుతూ, మానవజాతికి మంచి నీళ్ళను అందిస్తూ, నది గౌరవమర్యాదలను పొందుతోంది. చెట్లు, తమ పండ్లను తామే తినడం లేదు. పక్షులకు, మానవజాతికి తగినవిధంగా ఉపయోగపడుతూ, అవి తృప్తి చెందుతున్నాయి. ఒక పువ్వు, తనకోసమే వికసించి సుగంధ పరిమళాన్ని వ్యాప్తి చేయడం లేదు. సూర్యుడు తనకోసం మాత్రమే ప్రకాశించడం లేదు. ఇతరులకోసం జీవించడమే ప్రకృతిధర్మంగా ఉంటోంది.

ఉన్నతమైన జీవులైన మనుషులు కూడ ఆవిధంగా జీవించేందుకు సృష్టించబడిన వారే! మిగతా ప్రాణులన్నీ తమకు తెలియకుండా, మిగతా ప్రాణులకు సాయపడుతుండగా, మనుషులు మాత్రం ఆలోచించి, సాయపడుతుండే గుణాన్ని కలిగివుంటారు. జీవితాన్ని అర్థవంతంగా జీవించగల లక్షణం మనకే ఉన్నది.




## దానికీ ఒక కారణం ఉంది!

అమెరికాలోనున్న తన అక్కయ్యకు ఒక పార్శిల్ పంపించేందుకు తపాలా కార్యాలయానికి వెళ్లాడు ఓ యువకుడు. పార్శిల్‌కు తపాలా రుసుమును చెల్లించినప్పుడు, అతనికి రెండు రూపాయల చిల్లర డబ్బులు రావలసివుంది. ''మా దగ్గర చిల్లర లేదు''అని చెప్పిన తపాలా కార్యాలయ ఉద్యోగి, అతనికి రెండు రెవెన్యూ స్టాంప్‌లను అందించాడు. ''అంగళ్ళలో చిల్లర లేదంటూ చాక్లెట్లను అందిస్తుంటారు. కనీసం ఆ చాక్లెట్లను తినొచ్చు. మీరేమో నాకు ఎందుకూ పనికిరాని స్టాంపులను ఇస్తున్నారు''అంటూ తపాలా ఉద్యోగితో విరక్తిగా మాట్లాడి, ఆ స్టాంపులను తన పర్సులో పెట్టుకున్నాడు. కొన్నిరోజుల తరువాత ఆ సంగతినే మరచిపోయాడు. నేటి తరం యువకులలో పలువురికి తమ పర్సును శుభ్రం చేసే అలవాటు లేదు. ఆ యువకుడు కూడ అంతే!

కాలం పరుగులు పెట్టింది. అతను కాలేజీ చదువును ముగించి, సర్టిఫికేట్స్‌ను తీసుకునేందుకు వెళ్ళినప్పుడు, అతనికి కళాశాలలో ఎటువంటి బాకీలు లేవని నిర్ధారించేందుకు ఒక సర్టిఫికేట్‌ను అడిగారు. దానిపై రెవెన్యూ స్టాంపును అతికించి, సంతకం చేయాలని చెప్పారు. ఊరు బయట ప్రధానరహదారికి ప్రక్కనున్న ఆ కళాశాల సమీపంలో తపాలా కార్యాలయం లేదు. పలువురు విద్యార్థులు ఏం చేయాలో తెలియక సందిగ్ధతతో నిలబడివుండగా, అప్పుడే అతనికి గుర్తుకొచ్చింది. తన పర్సును తెరిచి చూశాడు. ఎప్పుడో పర్సులో పెట్టిన రెవెన్యూ స్టాంప్‌లు, అలాగే కొత్తగా ఉన్నాయి. తనకు ఒకటి, తన ప్రాణస్నేహితునికి ఒకటి అంటూ ఉపయోగించాడు.

జీవితంలో జరుగుతోన్న ఒక్కొక్క విషయానికీ అర్థవంతమైన కారణం ఉంటుందనే విషయాన్ని అతను అర్థం చేసుకున్నాడు. అప్పట్నుంచి ఒక సంఘటన జరిగినప్పుడు, వేదనలో మునిగిపోకుండా, దాని వెనుకనున్న కారణాన్ని గురించి ఆలోచించసాగాడు.

## దేవునికి కృతజ్ఞతలు!

ఒక మహారాజు తన సేవకుడిని పిలిచి, ''రాజభవనం తోటలోకి వెళ్లి, బాగా పండిన నాలుగు మామిడి పండ్లను కోసుకుని రా''అని ఆనతిచ్చాడు. సేవకుడు తోటలోకి వెళ్ళి చూడగా, అన్నీ పచ్చిపండ్లుగానే ఉన్నాయి. ఒక్కటి కూడ తినేవిధంగా పండలేదు. ఒట్టి చేతులతో తిరిగి వెళితే, మహారాజు కోపగించుకుంటాడనే విషయం అతనికి తెలుసు. 'మహారాజు పండ్లను తినాలి. అంతే కదా! వేరే ఏవైనా పండ్లను తీసుకుని వెళదాం'అని భావించాడు. ప్రక్కనున్న పనసచెట్టుకు ఎన్నో పండ్లు వ్రేలాడుతున్నాయి. అయితే అవి చాలా ఎత్తులో ఉన్నాయి. వాటిని కోసేందుకు ఆలస్యమవుతుంది కాబట్టి, అరటిచెట్టు నుంచి పండిన అరటిపండ్లను కోసుకుని, వాటిని ఒక బుట్టలో పెట్టి, తీసుకెళ్ళి మహారాజు ముందు పెట్టాడు.

మామిడిపండ్లు తినాలని ఆశించిన ఆ మహారాజు, అరటి పండ్లను చూడగానే నిరాశ చెందాడు. కోపావేశముతో ఆ అరటి పండ్లను సేవకుని ముఖంపైకి విసిరేశాడు. ఒక్కొక్క అరటిపండు తన ముఖంపై పడుతున్నప్పుడు, ఆ సేవకుడు 'దేవునికి కృతజ్ఞతలు'అంటూ రెండు చేతులను జోడించి, భక్తిపూర్వకముగా నమస్కరించసాగాడు. మహారాజుకు ఏమీ అర్థం కాలేదు. ''నేను నిన్ను కొడుతున్నాను. కానీ, నువ్వేమో దేవునికి కృతజ్ఞతలు చెబుతున్నావు...ఎందుకు?!''అని ప్రశ్నించాడు. జరిగిన విషయాన్ని సవివరంగా వివరించిన ఆ సేవకుడు, ''ఒకవేళ నేను ఆ పనస పండ్లను తీసుకుని వచ్చినట్లయితే, నాకు దారుణమైన గాయాలు ఏర్పడేవి కదా మహారాజా? ఆ దేవుని దయ, అరటిపండ్లను కోసుకుని వచ్చాను. అందుకోసమే ఆ దేవునికి కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నాను మహారాజా!''అని వివరించాడు. ఆ విధంగా నిజాన్ని తెలుసుకున్న ఆ మహారాజు, సేవకుడిని తనను మన్నించమని అభ్యర్థించాడు. ●




RAMRAJ

ఒక రాజు, అడవిలో వేటాడేందుకు వెళ్ళాడు. ఒక చిరుతపులిని వెంటాడుతూ వెళ్ళినప్పుడు, తనతోపాటు వచ్చిన సైనికుల నుంచి దారి తప్పి ఎక్కడికో చేరుకున్నాడు. చిరుతపులి వేట వలన అలసిపోయిన ఆ రాజును, ఓ దోపిడీదొంగల ముఠా అడ్డుకుంది. ఆ ముఠా, ఆ రాజును ఇంచుమించు చంపేందుకు చుట్టుముట్టడం జరిగింది. రాజు పెద్దగా అరిచాడు. సరిగ్గా ఆ సమయంలో, ఆ అడవికి ప్రక్కనున్న గ్రామంలో నివసిస్తోన్న ఆరుగురు యువకులు యథేచ్ఛగా ఆ మార్గంలో రావడం జరిగింది. దొంగలముఠా చుట్టుముట్టిన వ్యక్తి, రాజు అనే విషయం తెలియని ఆ యువకులు, ఆ దొంగలముఠాను తరుమగొట్టి, రాజును కాపాడారు. కాసేపట్లో సైనికులు కూడ అక్కడకు చేరుకున్నారు. యువకులకు రాజును కాపాడేమని అని తెలిసింది.

తనను కాపాడిన ఆరుగురు యువకులను, తన రాజభవనానికి పిలుచుకెళ్ళిన రాజు, వారికి కృతజ్ఞతలను తెలియజేసి, విందు భోజనాన్ని తినిపించాడు. వెళ్ళేటప్పుడు వాళ్ళు అడిగే కోరికలను నెరవేరుస్తానని చెప్పాడు. మొదటి యువకుడు, ''నాకు కొంచెం పొలాలను ఇస్తే బాగుంటుంది''అని అడిగాడు. రాజు అతనికి పొలాలనిచ్చాడు. రెండవ యువకుడు, ''వ్యాపారాన్ని చేసుకునేందుకు డబ్బు కావాలి'' అని అడిగాడు. రాజు, అతను అడిగినంత డబ్బును అందించాడు. మూడవ యువకుడు, తనకు ఒక ఇల్లు నిర్మించి ఇవ్వమని అడిగాడు. నాలుగవ యువకుడు, తనకు రాజసభలో ఉద్యోగం కావాలని అడిగాడు. ఐదవ యువకుడు, ''నాకు ఇంకొన్ని రోజులలో పెళ్ళి జరుగబోతోంది. రాజుగారు నేరుగా నా పెళ్ళికి వచ్చి, బహుమానాన్ని అందిస్తే గొప్పగా ఉంటుంది''అని అడిగాడు.

ఇప్పుడు ఆరవ యువకుడు, తనకు కావలసిన బహుమతిని కోరుకోవాలి. కాసేపు సందిగ్ధతకు లోనైన ఆ యువకుడు, అనంతరము ధైర్యంగా రాజుగారిని, ''నాకు ప్రస్తుతం ఎలాంటి బహుమతి అక్కరలేదు. మిమ్మల్ని మేము కాపాడినందుకు ఒక అవకాశంలాగ లభించిన ఈ మంచిరోజున, చాలా సాదాసీదా వ్యక్తియైన ఈ పేదవాని ఇంటికి వచ్చి, మేము అందించే సాధారణ ఆహారాన్ని స్వీకరించి, కొంతసేపు మా ఇంట్లోనే ఉండి, మా ఊరుకు గౌరవమర్యాదలను అందించాలని కోరుకుంటున్నాను మహారాజా''అంటూ సవినయముగా విన్నవించుకున్నాడు. తన నుంచి దేనిని స్వీకరించేందుకు కోరుకోకుండా, రాజుకు తను విందు భోజనాన్ని అందించాలని భావిస్తోన్న ఆ పేదింటి యువకుని ఆప్యాయతానురాగాలను, రాజును సంతోషంలో ముంచేశాయి. తన సింహాసనం నుంచి దిగి వచ్చి, అతడిని కౌగిలించుకుని, ప్రతి సంవత్సరం అతని ఇంటికి వస్తానంటూ మాట ఇచ్చాడు. మిగతా ఐదుగురు యువకులు, సదరు ఆరవ యువకుడిని ఎగతాళి చేశారు. ఊర్లోని ప్రజలందరికీ ఈ విషయాన్ని తెలియజేశారు. ''రాజుగారి దగ్గర్నుంచి బహుమతిని అందుకునే అవకాశాన్ని జారవిడుచుకున్న వెర్రిబాగులోడు''అంటూ హేళనగా మాట్లాడారు. అతను సదరు హేళనను చిరునవ్వులతో ఎదుర్కొన్నాడు.

మరుసటి సంవత్సరం రాజుగారు, ఆ యువకుని ఇంటికి రావలసిన రోజు దగ్గరపడింది. ఆ పేదింటి యువకుని ఇంటికి వెళ్ళే దారి సరిగ్గా లేదని గమనించిన సేనాధిపతి, ఆ ఊరుకు మంచి రహదారిని నిర్మించమని ఆదేశించాడు. పలు మంత్రివర్యులు ఆ ఊరుకు వచ్చి, మంచినీళ్ళు అంటూ అన్ని సౌకర్యాలను కల్పించారు. రాజుగారు ఆ పేదింటి యువకుని గుడిసెలో బస చేయడం కష్టమని భావించిన మంత్రి, ఆ పేదింటి యువకుని ఇంటిని రాజభవనంలాగ మార్చేశాడు. ఎంతమంది వచ్చినప్పటికీ, వారు కడుపునిండుగా భోంచేసి, తృప్తిగా వెళ్ళాలనే ఉద్దేశంతో ఎన్నో బండ్లలో భోజనపదార్థాలను తీసుకుని రావడం జరిగింది. తన కోరికతో ఊరుకు ఎంతో మంచి చేసిన ఆ యువకుడిని గ్రామస్థులందరూ పొగడ్తలతో ముంచేశారు.

ఒక్కొక్క సంవత్సరం రాజుగారు వచ్చిపోతుండే రోజు, ఒక తిరునాళ్ళలాగానే మారిపోయింది. గ్రామప్రజలకు మంచి జరిగింది. ఒక రోజు రాజుతోపాటు ఆ గ్రామానికి వస్తానని మంకుపట్టు పట్టిన యువరాణి, ఆ గ్రామానికి చేరుకుని, ఆ యువకుడి పద్ధతులను చూసి మెచ్చుకుంది. అతని జ్ఞానసంపదను, అందాన్ని చూసి అతని పట్ల ఆకర్షితురాలైంది. యువరాణి కోరిక ప్రకారం, రాజు తన కూతురుకి

# జీవితానికి చెందిన కారణాలను రూపొందించండి!







ఆ యువకునితో పెండ్లి చేశాడు. ఆ రాజుకు ఒక్క కూతురే. కుమారులు లేరు. తత్ఫలితముగా తనకు వయస్సు పైబడుతోన్న సమయంలో రాజు, తన అల్లుడైన ఆ యువకునికి పట్టాభిషేకం చేసి రాజ్యాన్ని అప్పగించాడు.

తను అందుకునే బహుమతి ద్వారా ఊరుకే మంచి జరగాలని ఆ యువకుడు భావించాడు. ఆ సద్భావనే అతనికి ఎంతో మంచిని చేసింది. మంచి కారణాలతో మనం పనులను చేస్తున్నప్పుడు, మంచి ఫలితాలు మనలను వెదుక్కుంటూ వస్తాయి.

ఒక మంచి కారణం మిమ్మల్ని ముందుకు నడిపిస్తున్నప్పుడు, మనం ఎందుకు జీవిస్తున్నామనే విషయం అవగతమవుతుంటుంది. మనం ఏవిధంగా మారాలనుకుంటున్నామనే విషయం పట్ల స్పష్టత ఏర్పడుతుంటుంది. మీ తలవ్రాతను తిరిగి వ్రాసుకోగలిగిన శక్తిని మీరు పొందుతుంటారు. మనకు చెందిన సమయం చాలా తక్కువ. ఆలోపు మనం చేయాలనుకునే పనులను ఖచ్చితంగా చేసి ముగించాలనే స్పష్టతతో కార్యనిర్వహణ చేయడాన్ని మొదలుపెడుతుంటారు.

❖ సూర్యుడే దేవుడనుకుంటే, ఆ సూర్యకాంతిలో మీరు చూస్తుండే మీ యొక్క నీడే మీరు జీవించేందుకైన కారణాల కూర్పు. మీతోపాటు ఆ కారణాలు వస్తూనేవుంటాయి. జీవితంలో దేనిని చేసినప్పటికీ, దానిని సంపూర్ణంగా చేసేందుకు ప్రయత్నించండి. ప్రేమాభిమానాలతో, మీ చుట్టూవున్న వారందరికీ మంచి లభించే పనులను చేయండి.

❖ జీవితం ఒక గొప్ప బహుమతి. దానిని పరిపూర్ణంగా జీవించేందుకైన కారణాల్ని ఒక్కొక్కరూ, ఒక్కోవిధంగా తీర్చిదిద్దుతున్నారు.

❖ ఈ భూమిపై మనం పుట్టడానికి వెనుక ఒక కారణము ఉంటుంది. జీవించేందుకు ఒక కారణం ఉంటుంది. కొంతమంది చిన్న వయస్సులోనే ఆ విషయాన్ని అర్థం చేసుకుంటున్నారు.

❖ తమకు చెందిన మార్గం ఇదేననే కారణాన్ని అవగతం చేసుకుని, ఎంపిక చేసుకునే మనుషులు, ఆ ప్రత్యేకించిన రంగంలో అత్యుత్తమమైన సాధనలు చేస్తుంటారు.

❖ తమ జీవితానికి తగిన కారణము ఇదేనని గ్రహించినవారు, తమలో అందుకు తగిన ప్రోత్సాహాన్ని రూపొందించుకుంటుంటారు. మానసిక బలం వారిని ముందుకు నడిపిస్తుంటుంది.

❖ 'మనం ఎందుకోసం జీవిస్తున్నాము?' అనే కారణం తెలియకుండా జీవిస్తుండే మనుషులు, తమకు తామే మంచిని చేసుకోవడం లేదు. వీరి వలన సమాజానికి కూడ ఎటువంటి మంచి జరగడం లేదు. కాబట్టి ఆ కారణాన్ని తెలుసుకోవాలి.

❖ తాము ఎందుకు జీవిస్తున్నామనే విషయాన్ని గ్రహించి, జీవిస్తుండే మనుషుల వలననే నాగరికత అభివృద్ధి చెందుతోంది. వాళ్ళే తోటివారికి ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంటారు. కొత్త కొత్త ఆవిష్కరణలను చేస్తూ, ఈ ప్రపంచ పోకడను మార్చేస్తుంటారు. మన జీవితాలను సులభతరం చేస్తుంటారు. ●



## అడగకూడదు!

**ప్ర**ఖ్యాత సంగీత విద్వాంసుడు మోజార్ట్‌ను కలిసేందుకు వచ్చిన ఓ యువకుడు, ''అయ్యా, అత్యుత్తమంగా పాటలకు సంగీతాన్ని సమకూర్చుతూ, పేరుప్రఖ్యాతులను పొందడం ఎలాగ?''అని అడిగాడు. అందుకు మోజార్ట్, ''నువ్వు వయస్సులో చిన్న వాడివి. ముందుగా సులభమైన పాటలకు సంగీతాన్ని సమకూర్చు. ఆవిధంగా కొంత అనుభవాన్ని పొందిన పిదప, పెద్ద పెద్ద ప్రయత్నాలను ప్రారంభించు''చెప్పాడు.


''మీరు మాత్రం పదేళ్ళ వయస్సులో చాలా పాటలకు సంగీతాన్ని సమకూర్చారు కదా?''అని ప్రశ్నించాడు ఆ యువకుడు. అందుకు మోజార్ట్, ''నిజమే...కానీ, ఏవిధముగా పాటలకు సంగీతాన్ని సమకూర్చాలనే విషయాన్ని గురించి ఏ ఒక్కరినీ అడుగలేదుగా?''అంటూ చిరునవ్వులతో జవాబును చెప్పాడు.

## రెండవ బహుమతి!

**ఎ**న్నో సంవత్సరాలకు ముందు పసిఫిక్ సముద్ర తీరాన ఉన్న ఓ నగరములో ఒక వేడుక జరిగింది. ఆ వేడుకలో హాస్యనటుడు చార్లీఛాప్లిన్ లాగానే నటించేవారికి బహుమతి అందించబడుతుందని వేడుకను నిర్వహించేవారు ప్రకటించడం జరిగింది. ఎక్కుల సంఖ్యలో జనం వచ్చారు.

అదేసమయంలో విశ్రాంతి తీసుకునేందుకు చార్లీఛాప్లిన్ ఆ నగరానికి విచ్చేశాడు. చార్లీఛాప్లిన్ ఆ నగరానికి వచ్చిన విషయం ఏ ఒక్కరికీ తెలియదు. ఈ పోటీని గురించి వినగానే, ఛాప్లిన్ కూడ, చలనచిత్రంలో నటించేటప్పుడు ధరించే దుస్తులతో ఆ పోటీలో పాల్గొన్నాడు.

మారువేషాన్ని ధరించి నటించిన వేరే వ్యక్తికి ప్రథమబహుమతి లభించగా, ఛాప్లిన్‌కు మాత్రం రెండవ బహుమతి లభించింది. నిజానికంటే అబద్ధాలనే ప్రజలు ఎక్కుగా నమ్ముతుంటారనే విషయానికి ఈ సంభవం సరైన ఉదాహరణ.





## అది దురదృష్టం కాదు!

**స్కా**ట్లాండ్ దేశంలో జీవిస్తోన్న క్లార్క్ కుటుంబానికి అమెరికాకు వెళ్ళాలనేది చిరకాలపు కోరిక. వైమానిక సౌకర్యాలు లేని ఆరోజుల్లో, నౌకలో పయనిస్తూ అమెరికా చేరుకోవలసి ఉంటుంది. అందుకోసమే కొన్ని సంవత్సరాలపాటు క్లార్క్ కుటుంబం డబ్బులను కూడబెట్టడం జరిగింది. క్లార్క్, అతని భార్య, తొమ్మిదిమంది

## దేవుడు పెద్దాయన!

**గాం**ధీమహాత్ముడు ప్రార్థన సమయాన్ని 'అది దేవునితో మాట్లాడుకునే సమయం'అని చెబుతుండేవారు. ఒకసారి గాంధీజీ, తమ క్రైస్తవ స్నేహితుని ఇంటికి వెళ్ళారు. సరిగ్గా ఆ సమయంలో ఆయన స్నేహితుడు ప్రార్థన చేస్తూ, గాంధీజీ వచ్చిన విషయాన్ని తెలుసుకుని వెనువెంటనే ప్రార్థనను ముగించాడు. గాంధీజీ ఆ కాసేపు వేచియుండేవిధంగా చేసినందుకు మన్నించమని అడిగాడు. ఆ స్నేహితుని నుంచి అంటువంటి మాటలు గాంధీజీ ఎదురుచూడలేదు.



## తెలియకపోవడం వలన ముగిసింది!

ఒక కళాశాలలో గణిత పాఠం బోధించబడుతోంది. గణిత మేధావులుసైతం పరిష్కరించలేకపోయిన రెండు లెక్కలను బ్లాక్ బోర్డుపై చాక్‌పీస్‌తో వ్రాసిన అధ్యాపకుడు, ''ఇవి ఇప్పటివరకు అర్థంగాని పజిల్స్. ఎవ్వరూ ఈ లెక్కలకు సమాధానాలను కనిపెట్టలేకపోయారు''అని చెప్పాడు.

ఆరోజు ఒక విద్యార్థి తరగతికి చాలా ఆలస్యంగా వచ్చాడు. ఆలోపు తరగతి సమయం ముగిసిపోయింది. మిగతా విద్యార్థులందరూ విరామసమయం కాబట్టి, తరగతి గది నుంచి బయటకు వెళ్ళిపోవడంతో, బ్లాక్‌బోర్డుపై వ్రాయబడిన లెక్కలను హోంవర్క్ అని ఆ విద్యార్థి భావించడం జరిగింది. తన నోటుపుస్తకంలో ఆ లెక్కలను వ్రాసుకున్నాడు. మామూలు లెక్కలకంటే ఆ లెక్కలు కొంచెం కష్టంగా అనిపించినప్పటికీ, వాటికి తగిన సమాధానాలను మరుసటిరోజు తమ ఉపాధ్యాయునికి చూపించాడు. ఆ లెక్కల పరిష్కారాలను చూసిన ఉపాధ్యాయునికి అమితాశ్చర్యం!

ఆ విద్యార్థే, తదనంతరం ప్రసిద్ధి చెందిన గణిత మేధావిగా పేరుప్రఖ్యాతులను పొందిన జార్జ్ డియాస్టిక్. ఆ సాధనకు ఆయన చెప్పిన కారణం, ''ఆ లెక్కలకు ఏ ఒక్కరూ సమాధానాలను కనిపెట్టలేకపోయారనేది నాకు తెలియదు. అందుకే ఆ లెక్కలకు సమాధానాలను కనిపెట్టగలిగాను.''

పిల్లల ప్రయాణ ఖర్చులకోసం డబ్బులను కూడబెట్టడం జరిగింది.

ఆ సమయంలో కొత్తగా ఒక నౌక నిర్మించబడింది. అది అమెరికా నుంచి ఇంగ్లండ్‌కు చేరుకుంది. ఆ గొప్ప నౌకలో పయనించడమనేది ఓ తీయనైన జ్ఞాపకంలాగ ఉండిపోతుందనే అభిప్రాయంతో, తమ కుటుంబానికి టిక్కెట్లను కొన్నాడు క్లార్క్.


వారు అమెరికాకు బయలుదేరేందుకు ఒక వారం ముందు, క్లార్క్ చిన్నకొడుకుని ఒక కుక్క కరిచింది. పిచ్చికుక్కలు కరవడం వలన రేబిస్‌వ్యాధివ్యాప్తిచెందుతోన్నభయానకకాలంఅది.ఆచిన్నపిల్లాడికి చికిత్స చేస్తోన్న వైద్యులు, ఆ పిల్లాడి నుంచి కుటుంబాన్ని 14 రోజుల పాటు దూరంగా ఉంచారు. ఇంటి వాకిలి ముందు కంచెను నిర్మించారు. ఆ కుటుంబము నుంచి ఏ ఒక్కరూ బయటకు వెళ్ళకూడదు. తమ కుటుంబం కోల్పోయిన అమెరికా అవకాశాన్ని తలుచుకుంటూ వేదనాభరితుడైపోయిన క్లార్క్, తన కొడుకును, ఆ కుక్కతోపాటు దేవుడిని కూడ తెగ తిట్టాడు.

ఆ నౌక, వారు లేకుండానే బయలుదేరి వెళ్ళిపోయింది. ఐదు రోజుల తరువాత ఒక దిగ్భ్రాంతికరమైన వార్త! సముద్రం మధ్యలో ఒక మంచుగుట్టను ఢీకొట్టిన ఆ నౌక సముద్రములో మునిగిపోయిందనేదే ఆ వార్త. ఆ నౌకలో పయనించిన కొన్నివందల మంది చనిపోయారు. అవును, క్లార్క్ కుటుంబం పయనించాలనుకున్న నౌక, టైటానిక్ నౌకే! ఏ కుక్కకాటును దురదృష్టం అనుకుంటూ క్లార్క్ తిట్లదండకాన్ని కురిపించాడో, అదే కుక్క కాటు క్లార్క్ కుటుంబాన్ని కాపాడింది. ఆ విషయాన్ని అవగతం చేసుకున్న క్లార్క్ దేవుడిని క్షమించమని వేడుకుని, కృతజ్ఞతలను తెలియజేసుకున్నాడు.

''మన్నించమని ఎందుకు అడగటం?'' అని గాంధీజీ వేదనాభరితులైపోయారు.

అందుకు ఆయన స్నేహితుడు, ''మీరు ఒక గొప్ప వ్యక్తి. మీతో మాట్లాడేందుకు ప్రార్థన సమయాన్ని తగ్గించుకున్నాను'' అని చెప్పాడు. అతని మాటలను విన్న గాంధీజీ, ''దేవుడు నాకంటే ముఖ్యమైన పెద్దాయన కదా? ఆయనతో నువ్వు మాట్లాడుతున్నప్పుడు, ఆ స్వామివారికంటే తక్కువ స్థాయికి చెందిన నేను వేచియుండాలి కదా? అదే సరైన పద్ధతి''అని వివరించాడు.

గాంధీజీకి ప్రార్థన అనేది కేవలం ఒక పూజ మాత్రమే కాదు; అది దేవునితో మనం మాట్లాడుకునే సమయం! ●





# జీవితానికి చెందిన నియమాలను తెలుసుకుందాం!

వీధుల్లో తిరుగాడుతోన్న ఒక కుక్క, మనుషులే లేని ఒక బంగళా లోకిప్రవేశించింది. 'తినేందుకుఏమైనాదొరుకుతుందా?' అను కుంటూ ప్రక్కనున్న గదిలోకి దూరిన కుక్క దిగ్భ్రాంతితో ఎగిరి గంతే సింది. ఆ గదిలో లెక్కలేనన్ని కుక్కలు ఉన్నాయి. ఆ కుక్కకు కోపంగా అనిపించడంతో, 'గుర్రు'మని అంది. అందుకు సమాధానం ఇచ్చి నట్లుగా అక్కడున్న కుక్కలన్నీ 'గుర్రు'మన్నాయి.

ఆ దృశ్యాన్ని చూస్తూ, ఆ శబ్దాలను విన్న ఈ కుక్క కాస్తంత భయ పడింది. అయినప్పటికీ, తన భయాన్ని బహిర్గతం చేయకుండా ''భౌ...భౌ...''అంటూ అరిచింది. వెంటనే అక్కడున్న కుక్కలన్నీ ''భౌ...భౌ...'' మని అరిచాయి. ఈ కుక్క అలసటతో అరవడాన్ని నిలిపేయగానే, అవి కూడ మొరగడాన్ని నిలిపివేశాయి. మరలా ఆ కుక్కకు కోపంతోపాటు భయం కలగడంతో, పిచ్చిపట్టినట్లుగా అరవ సాగింది. ఆ తదనంతరం ఆ కుక్కలన్నీ అదేవిధంగా అరిచాయి. చివరకు ఆ కుక్క భయంతో అరిచి అరిచి చనిపోయింది.

ఆ కుక్క కొంచెం జాగ్రత్తగా పరిశీలించినట్లయితే, దానికి విషయం అర్థమయ్యేది. తను ప్రవేశించిన గదిలో ఎన్నో అద్దాలు గోడలకు బిగించబడివున్నాయి; తన చుట్టూ కనిపించిన కుక్కలు తన యొక్క ప్రతిబింబాలే; మొరిగినది తన చుట్టూవున్న కుక్క ప్రతిబింబములు కాదు; ప్రతిధ్వనులు!

'ఇనుమును దేనివల్ల ధ్వంసము చేసేం దుకు కుదరదు. కానీ, అదే తుప్పు పట్టి తనను తానే ధ్వంసం చేసుకుంటుంటుంది' అంటూ ప్రసిద్ధి చెందిన ఒక నానుడి ఉన్నది. ఏ ఒక్క మని షిని, వేరే ఎవ్వరూ నాశనం చేయలేరు. అతని యొక్క పనులే అతను నాశనమయ్యేందుకు తోడ్పడే ఆయుధాలుగా ఉంటుంటాయి. ఒకతను, తన మనస్సులో ఏమని భావిస్తుంటాడో, ఆ ప్రకారమే అతని యొక్క పురోభివృద్ధి, పతనం ఉంటుంటాయి.

ఏమాత్రం పరిచయం లేని వ్యక్తులు సైతం తప్పులు చేసినప్పుడు, మన్నించేందుకు సిద్ధంగా ఉంటుంటారు కొంతమంది. అయితే, బంధు మిత్రులలో ఎవరైనా, ఏదైనా తప్పు చేస్తే, ఓర్చుకోలేకపోతుంటారు. వెంటనే శిక్ష విధించే న్యాయాధిపతిగా మారిపోతుంటారు. రక్తసంబంధీ కులను సైతం ఒక్క మాట కోసం జీవితపర్యంతం విరోధులుగా భావి స్తుండే పలువురిని మనం చూస్తుంటాము.

హడావిడిగా బయటకు వెళ్తున్నప్పుడు, ఎదురుగా వస్తోన్న వ్యక్తిని చూడగానే, 'పొద్దున్నే ఈ ముఖాన్ని చూశామే? పని అవుతుందో, లేదో?' అంటూ శకునం చూస్తుంటారు. 'సరిగ్గా ఈ సమయంలో ఇతను ఎందుకు ఫోన్ చేస్తున్నాడు?'అంటూ చరవాణి తెరపై పేరును చూస్తూ విసుగు చెందుతుంటారు. 'మనం మాట్లాడుతున్నది ఏమిటి? ఇతను మన మాటలను పట్టించుకోకుండా అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నాడే?' అంటూ కోపావేశాలతో రగిలిపోతుంటారు.



జీవితంలో నాలుగు నియమాలు, వారికి అర్థం కావడం లేదు. ఇక్కడ పలు విషయాలు యథేచ్ఛగా జరుగుతున్నట్లుగా కనిపించిన ప్పటికీ, ఏదో ఒక ముందస్తు తీర్మానం ప్రకారం అవి జరుగుతున్న ట్లుగా చెబుతున్నాయి ఈ నియమాలు. 'ఖోస్ థియరీ'అంటూ ఒక ప్రసిద్ధ సిద్ధాంతం ఉంది. 'భూమికి ఒక ప్రక్కన ఎగురుతుండే సీతాకోక చిలుక రెక్కలు ఆడించడానికీ, భూమికి మరో ప్రక్కన భూమిని ఆడించే స్థాయికి ఏర్పడుతుండే భూకంపానికి సంబంధం ఉంది'అనేదే ఆ సిద్ధాంతం. అలాంటివే ఈ జీవితానికి సంబంధించిన నియమాలు!

ఇందులో మొదటి నియమం, 'మీరు ఏ నిముషములో ఎవరిని కలుసుకున్నప్పటికీ, సరైన వ్యక్తినే కలుసుకున్నారు' అనేది.

మీ బంధురికాలు, మీరు పుడుతున్నప్పుడే తీర్మానించబడుతుం టాయి. మీ స్నేహితులు, మీరు కలసిపోతుండే వలయం నుంచి వస్తు న్నారు. మీ జీవితంలో ఏ ఒక్కరూ యథేచ్ఛగా లేక ఎటువంటి కారణం లేకుండా ఎదురుపడటం లేదు. ఒక్కొక్క విషయం చాలా ఖచ్చితంగా పథక రచన చేయబడినవి. మీ జీవితములో ఎదురుపడుతుండే వ్యక్తులు; మీకు అనుభవాలను అందిస్తున్నారు; పాఠాలను నేర్పిస్తు న్నారు; సాయపడుతూ మిమ్మల్ని బలపరుస్తున్నారు. తప్పులు చేస్తూ మీకు పరిపక్వతను కలిగిస్తున్నారు. కాబట్టి, ఎట్టి పరిస్థితులలో మీరు సదరు వ్యకులపై కోపగించుకోవడం అర్థవంతమైన విషయం కాదు.

రెండవ నియమం, 'ఏదైతే జరిగిందో, అదొక్కటి తప్ప, వేరేఏదీ జరిగేందుకు అవకాశం లేదు.'


కొంతమంది గతంలో జరిగిన తప్పులను తలుచు కుంటూ గొణుగుతూ కాలాన్ని గడుపుతుంటారు. ''అమరావతిలో ఆ రోజుల్లో ఒక ఎకరం ధర పదివేల రూపాయలు. పది ఎక రాలు కొనుక్కోమని నా మిత్రుడు బలవంతపెట్టాడు. అప్పుడు నా దగ్గర పది ఎకరాలు కొనగలిగే డబ్బులు ఉన్నప్పటికీ, నేను కొనలేదు. అప్పుడు నేను పది ఎకరాలను కొనివున్నట్లయితే, ఈ రోజు నేను కోటీశ్వరుడిని. ఎందుకంటే ఇవాళ అమరావతిలో, ఎకరం ధర రెండు కోట్లు. మరి పది ఎకరాల ధర...?''అంటూ కొంతమంది గొణుక్కుంటూ ఉంటారు. ''బంగారం ధర ఒక గ్రాము 400 రూపాయలుగా ఉన్న ప్పుడు, పది గ్రాముల గొలుసు కొనివ్వమని మా ఆయనను ఎంత గానో బ్రతిమాలాను. ఈ మనిషి నా మాటలను పట్టించుకోలేదు. ఇవాళ ఒక గ్రాము బంగారం ధర పదింతలకు పైగా పెరిగిపోయింది'' అంటూ కొంతమంది స్త్రీలు వేదనపడుతుంటారు. ''మంకుపట్టుతో ఇంజినీరింగ్ చదువు చదవకుండా కామర్స్ చదివినట్లయితే ఈపాటికి ఏదో ఒక బ్యాంకులో గొడవలే లేకుండా ఉండేవాడిని'' అని కొందరు



వేదనపడుతుంటారు. ఈవిధంగా తమ జీవితాలలో జరగని విషయా లను తలుచుకుంటూ వ్యథాభరితులైపోతుండేవారి సంఖ్యే అధికం. అయితే నిజం ఎవరికి తెలుసు...కోల్పోయిన అవకాశం అంటూ వీరు భావిస్తుండేచోట ఉంటుండేవారు, అదొక పెద్ద శాపముగా భావిస్తూ ఉండవచ్చు.

మూడవ నియమం, 'ఒక్కొక్క సమయంలో ఏది జరగడం మొద లవుతుందో, అదే దానిని ప్రారంభించేందుకు సరైన సమయం.'

ఇరవైయ్యేళ్ళ ప్రాయంలో వ్యాపారాన్ని ప్రారంభించి కోటీశ్వరు లుగా ఎదిగినవారున్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత 60 యేళ్ళ ప్రాయంలో కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించి, విజయశిఖరాలను అందుకున్నవారుకూడ ఉన్నారు. అలాగే, నూరేళ్ళు నిండిన ఒక వయోవృద్ధుడు, వృద్ధులకోసం నిర్వహించబడిన 100 మీటర్ల పరుగు పందెంలో గిన్నెస్ రికార్డును సృష్టిం చాడు. 'ఇప్పుడే తగిన అవకాశం దొరికింది' అని భావిస్తూండేవారికి ఎప్పటికీ ఓటమి ఉండదు.



నాలుగవ నియమం, 'జరిగినది, జరిగిపోయినట్లే!'

జీవితంలో ఏదో ఒక విషయం, మనం ఇష్టపడని రీతిలో ముగించ వచ్చు. 'ఇది మాత్రం ఈవిధముగా జరిగినట్లయితే'అంటూ ఊహాజనిత మైన కోటను నిర్మించి, అందులో మహారాజు లాగ జీవిస్తూ వుండిపోకూడదు. గడిచిన క్షణాన్ని మరలా ఆస్వాదించేందుకు కుదరదు. కాలయంత్రములో కూర్చుని, గతకాలంలోకి వెళ్ళి, అప్పుడు జరిగిన విషయాలను మరలా మార్చేందుకు కుదరదు. జీవితానికి రివర్స్ గేరు అనేది లేదు. ఈ పచ్చి నిజాన్ని గ్రహించాలి.

ఒక్కొక్క సంఘటన మనకు కొన్ని పాఠాలను అందిస్తున్నాయి. నేర్చుకోవాలనుకునేవారు పురోగమిస్తున్నారు. పిడివాదంతో అక్కడే ఉండిపోతుండేవారు, ఎలాంటి పురోగతిని సాధించలేక కనుమరుగై పోతుంటారు. ●



# దానికి కూడ ఒక కారణం ఉన్నది!



అన్నివిధాలైన సౌకర్యాలు, అవసరానికి మించి లభిస్తోన్న నేటి ఆధునిక జీవనవిధానంలో, మనకు కొరతగా ఉంటోన్న ఒకే ఒక విషయం, సహనం. దేనికోసం వేచియుండగల సహనగుణం లేని వారుగా పలువురు మారిపోతున్నారు. సిగ్నల్‌లో ఎరుపు రంగు లైటు వెలిగితే విసుగు, మనం ఎక్కాల్సిన బస్సు ఆలస్యంగా వస్తే కోపం, మనం కలుసుకోవాలనుకున్న ఒక వ్యక్తిని కలువలేకపోయినట్లయితే విరక్తి భావన... ప్రతిరోజూ జీవితంలో ఎదురవుతుండే చిన్న చిన్న అడ్డంకులు, ఆలస్యాలు, అశ్రద్ధ అంటూ అన్ని విషయాలకు మనం కోపంతో రెచ్చిపోతూ, మన సహజత్వాన్ని కోల్పోవాలా? ఈ ప్రశ్న మీ మనస్సులో తలెత్తినట్లయితే, ఖచ్చితంగా ఈ వ్యాసాన్ని చదవండి...

2001 వ సంవత్సరములో, అక్టోబర్ 11 వ తేదీ. అమెరికా న్యూయార్క్ నగరంలోని ప్రపంచ వాణిజ్య కేంద్రం యొక్క రెండు భవనాలను తీవ్రవాదులు నేలమట్టం చేశారు. ఆ భవనాలను రెండు విమానాలు ఢీకొట్టడంతో ప్రపంచ వాణిజ్య కేంద్ర భవనాలు నేల మట్టమై కొన్నివేలమంది ప్రాణాలను కోల్పోయారు. ఆ భవనాలలో పలు సంస్థలకు చెందిన కార్యాలయాలు ఉన్నాయి. ఆ తాకిడి వలన ఎదురైన ఆందోళన, దిగ్భ్రాంతి మరియు వేదనల నుంచి బయట పడేందుకు చాలారోజుల సమయం పట్టింది. అది చరిత్రలో ఒక దారుణమైన విషయంలాగ లిఖితమైపోయింది.

ఆ తదనంతరం, కొన్ని నెలల పిదప న్యూయార్క్ నగరములో ఒక సమావేశం జరిగింది. తాకిడి జరిగిన భవనాలలోని కార్యాలయాలలో ఉద్యోగాలను చేస్తూ, ఆ తాకిడిలో ప్రాణాలతో బయటపడిన వారు పాల్గొన్న సమావేశం అది. తాము ఏవిధంగా మరణం అంచుల నుంచి బయటపడ్డామనే విషయాలను వివరిస్తూ వాళ్ళందరూ తమ అనుభవాలను పంచుకున్నారు.

▪ ఒక సంస్థకు చెందిన కార్యనిర్వాహకుడు ఆరోజు కార్యాలయానికి ఆలస్యంగా రావడానికి వెనుకనున్న కారణం తన కూతురు. ఆ రోజే అతని కూతురు ప్రప్రథమంగా పాఠశాలకు వెళ్తోంది. 'నాన్నే, నన్ను పాఠశాలకు తీసుకెళ్ళాలి' అంటూ ఆ చిన్నారి మంకుపట్టు పట్టింది. వేరే దారిలేక అతను విసుగ్గా, తన కూతురును పాఠశాలలో వదిలిపెట్టి, కార్యాలయానికి 15 నిముషాలు ఆలస్యంగా బయలుదేరాడు. తత్ఫలితముగా ప్రాణాలతో బయటపడ్డాడు.

▪ ఒక మహిళ ఆలస్యంగా రావడానికి కారణం, వాళ్ళింట్లోని గడియారపు అలారం. అకస్మాత్తుగా బ్యాటరీలోని శక్తి ముగియడంతో, ఉదయాన్నే గడియారపు అలారమ్ మ్రోగలేదు. అందువలన ఆమె ఎప్పటిలాగ సరైన సమయానికి బయలుదేరేందుకు కుదరలేదు. ఆలస్యంగా నిద్ర లేచిన ఆమె, గడియారాన్ని తిట్టుకుంటూ బయలుదేరినప్పుడు అరగంటపాటు ఆలస్యమయ్యింది. కార్యాలయ భవనం దగ్గరకు చేరుకుంటున్నప్పుడు, ఆ భవనము పొగమంటలతో కూలిపోవడాన్ని ప్రత్యక్షంగా చూడటం జరిగింది.

▪ ఎప్పుడూ సరైన సమయానికి ఖచ్చితంగా కార్యాలయానికి చేరుకుంటుండే ఒకతనికి, అనుకోకుండా ఇబ్బంది. అతను ఎప్పుడూ పయనిస్తుండే రహదారిలో ఒక ప్రమాదం. రెండు కారులు ఢీకొట్టుకోవడంతో రాకపోకలు స్తంభించాయి. పోలీసులు వచ్చి, పరిస్థితులను సరిదిద్దేందుకు ఒక గంట సమయం పట్టింది. ఉరుకులు, పరుగులతో కార్యాలయానికి వస్తోన్న అతను, కార్యాలయ భవనం సమీపానికి చేరుకుంటున్నప్పుడు మరలా ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయాడు. కోపావేశాలతో అందరినీ తిట్టుకుంటూ, కారులోనుంచి తొంగి చూసిన అతనికి, అతని కార్యాలయ భవనం కూలిపోవడం కనిపించింది. అందువలననే ఈ ట్రాఫిక్‌జామ్ అనే విషయం అతనికి అవగతమయ్యింది.

▪ టెలీఫోన్ ఆపరేటర్‌గా కార్యాలయంలో విధులను నిర్వహించిన ఒక మహిళ, ప్రాణగండం నుంచి బయటపడిన సంఘటన ఆసక్తికరమైనది. ఉదయాన్నే కార్యాలయానికి వెళ్ళేందుకు సిద్ధపడి, అల్పాహారాన్ని తింటున్నప్పుడు, ఆమె దుస్తులపై ఆహారం చిందిపడింది. ఆ మరక పడిన దుస్తులను మార్చుకుని, కొత్త దుస్తులతో బయలుదేరింది. ఎప్పుడూ ఎక్కుతుండే బస్సు వెళ్ళిపోయింది. ఆ తర్వాత బస్సు 20 నిముషాల తదనంతరమే వస్తుంది. ఆందోళనతో ఆ బస్సు ఎక్కి కూర్చుంది. బస్సు కిటికీలోనుంచి ఆమె చూసిన దృశ్యం, ఆమెను భయాందోళనలకు గురిచేసింది. తమ కార్యాలయ భవనాన్ని విమానం ఢీకొడుతోన్న దృశ్యం అది.

▪ ఇంకో కార్యాలయంలో మానవ వనరుల శాఖ అధికారి, కార్యాలయానికి బయలుదేరుతూ, గడప బయటకు, కాలు బయటపెట్టినప్పుడు, ఇంట్లో దూరవాణి మ్రోగింది. ఇంట్లోకి వెళ్ళి దూరవాణిని తీసుకుని మాట్లాడాడు. దూరవాణిలో మాట్లాడుతున్నది గ్రామంలో నివసిస్తోన్న అతని నాయనమ్మ. ఈయన ఆతృతను పట్టించుకోకుండా ఆమె మాట్లాడుతూనే వుంది. ఎన్నో నెలల పిదప ఆమె మాట్లాడుతుండటం వలన, అతను కూడ కాదనలేకపోయాడు. దూరవాణి పరికరాన్ని ఆమె క్రింద పెట్టేంతవరకు, తన నాయనమ్మ మాటలను వింటూ వున్నాడు. కార్యాలయానికి వెళ్ళేందుకు ఆలస్యమయ్యింది. అయితే తన నాయనమ్మతో సంభాషణే అతని ప్రాణాలను కాపాడింది.



▪ రాత్రిపూట షెడ్డులో నిలిపిన కారు, ఉదయాన్నే కార్యాలయానికి బయలుదేరుతున్నప్పుడు చూస్తే, పంక్చర్ అయ్యింది. టైరును మార్చుకుని కార్యాలయానికి వెళ్ళేందుకు ఆలస్యమైనందువలననే అతను ప్రాణాలతో బయటపడ్డాడు.

▪ ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆరోజే కొత్తగా వాకింగ్ బూట్లను కొనుక్కున్నాడు. బాగా బిగుతుగానున్న ఆ బూట్లను తొడుక్కుని కాస్తంత దూరం నడవగానే అతని కాళ్ళకు బొబ్బలు. అనంతరం అతను ఒక్క అడుగును కూడ ముందుకు వేయలేని పరిస్థితి ఎదురైంది. బస్సులోనుంచి క్రిందికి దిగిన అతను, ఒక మందుల దుకాణంలో బ్యాండ్ & ఎయిడ్‌ను తీసుకుని కాళ్ళకు అంటించుకున్నప్పటికీ, ఎటువంటి ఫలితం కనిపించలేదు. ఇక చేసేదేమీలేక మెల్లగా వెళ్తుండగా, తమ కార్యాలయ భవనం కూలిపోవటాన్ని అతను చూశాడు.

▪ ఒక వనితకు కొన్ని రోజులముందే ప్రసవం జరిగింది. ఆ చిన్నారిని చూసుకునేందుకు రోజూ ఒక పనిమనిషి వస్తుంటుంది. ఆరోజు సదరు పనిమనిషి సెలవు కావాలని అడగడంతో, వేరేమార్గం లేక తన చిన్నారిని చూసుకునేందుకు ఆమె ఇంట్లోనే ఉండిపోయింది. ఒకవేళ ఆరోజు పనిమనిషి వచ్చివున్నట్లయితే, ఆ చిన్నారి తన తల్లిని శాశ్వతంగా కోల్పోయేది.

తమ జీవితంలో ఎదురుచూడని విధముగా ఎదురైన చెడు విషయాలే, తమ ప్రాణాలను కాపాడేందుకు వెనుకనున్న కారణాలు అంటూ వారు కన్నీటిపర్యంతమైపోతూ వివరించారు. కాబట్టి, బస్సును అందుకోలేకపోయినప్పటికీ, ఎక్కువసేపు క్యూలో నిలబడాల్సివచ్చినప్పటికీ, ఉదయాన్నే పిల్లలను బడిలో వదిలిపెట్టినందువల్ల ఆలస్యం జరిగినప్పటికీ, ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయినప్పటికీ, కోపావేశాలతో విసుగుచెందవద్దు. ఈ క్షణంలో అలా జరగడానికి వెనుక ఏదో ఒక కారణం ఉన్నదని భావించండి. అవి ఆ భగవంతునిచే ఆశీర్వదించబడిన విషయాలేనని భావించినట్లయితే...ఎప్పుడూ కోపావేశాలు... విరక్తి, విసుగు...మన దగ్గరకు రావడమనేది జరుగదు. ●



RAMRAJ

# కారణం ఉన్న లెక్క!

ప్రసిద్ధి చెందిన దేవాలయంలో ఒకతను పారిశుద్ధ్యకార్మికునిగా పనులను చేస్తున్నాడు. రోజూ కొన్నివేలమంది వస్తూ, పోతూ ఉండే దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేస్తుండే అతని మనస్సులో నిత్యం దైవచింతన తప్ప, వేరే విషయాలకు సంబంధించిన ఆలోచనలే ఉండవు. అందరూ దేవునికి నమస్కరిస్తూ ఏవేవో కోరికలను కోరుకుంటున్నారు. నిత్యం ఆలయంలోనే ఉంటూ విధులను నిర్వహిస్తోన్న ఆ కార్మికుడు దేవుడిని ఎలాంటి వరాన్ని కోరుకోవడం లేదు.

‘దేవుడు ఎప్పుడూ ఈవిధంగా నిలబడేవున్నాడే? ఆయనకు కాళ్ళు నొప్పులు పుట్టవా?’ అని కలత చెందుతుంటాడు. ఒకరోజు గర్భగృహంలోకి వెళ్ళి, ‘‘కావాలంటే నేను, నీకు బదులుగా నిలబడేవుంటాను స్వామీ! నువ్వు కాసేపైనా విశ్రాంతి తీసుకో స్వామీ’’ అంటూ అమాయకంగా అభ్యర్థించాడు.

వెంటనే దేవుడు అతని ముందు ప్రత్యక్షమయ్యాడు. ‘‘నువ్వు కోరుకున్నట్లుగా ఈరోజు విశ్రాంతి తీసుకుంటాను. నా బదులుగా నువ్వు నిలబడు. అయితే నాలాగానే కదలకుండా నిలబడాలి. నువ్వు ఒక శిలలాగ వుంటున్నావనే విషయాన్ని మరువరాదు. ఎవరితోనూ మాట్లాడకూడదు’’ అని చెప్పాడు దేవుడు. ఆ కార్మికుడు అందుకు సమ్మతించడంతో, అతడిని శిలలాగ మార్చేశాడు దేవుడు.

ఆరోజు మొట్టమొదటగా పూజలు చేసేందుకు వచ్చిన ఒక ధనవంతుడు, ‘‘నేను వ్యాపారంలో మరింతగా పైకెదగాలి’’ అని కోరుకున్నాడు. పూజ ముగిసిన తదనంతరం పెద్ద మొత్తాన్ని హుండీలో కానుకగా సమర్పించాడు. తిరిగి వెళ్తున్నప్పుడు, తన డబ్బుల సంచిని గుడిలోనే మరచిపోయి, వదిలేసి వెళ్ళిపోయాడు. ఆ తరువాత ఒక నిరుపేద భక్తుడు స్వామి దర్శనానికి వచ్చాడు. అతడు హుండీలో కానుక వేసేందుకు ఒకే ఒక్క రూపాయి మాత్రమే ఉన్నది. దానిని హుండీలోవేసి, ‘‘నాకుటుంబసమస్యలుతీరేందుకుఅనుగ్రహించు స్వామీ’’ అని కళ్ళు మూసుకుని మొక్కుకున్నాడు. అతను కళ్ళు తెరిచి చూడగా, అతని ముందు ఆ ధనవంతుడు మరచిపోయి వదిలేసిన డబ్బుల సంచి కనబడింది. ‘‘దేవుడా! నా ప్రార్థనను ఆలకించి, డబ్బులను అందించినందుకు కృతజ్ఞతలు’’ అని చెప్పి, ఆ సంచిని తీసుకుని వెళ్ళిపోయాడు సదరు నిరుపేద.

కాసేపటి తరువాత ఒక వ్యాపారి వచ్చాడు. ‘‘స్వామీ! వ్యాపారం కోసం నౌకలో పలు దేశాలకు వెళ్తున్నాను. నన్ను ఆశీర్వదించండి’’ అంటూ వేడుకున్నాడు. ఆలోపు డబ్బులను పోగొట్టుకున్న ధనవంతుడు పోలీసులతోపాటు ఆలయానికి చేరుకున్నాడు. అక్కడున్న వ్యాపారిని చూసి, ‘‘ఇతనే నా డబ్బు సంచిని దొంగిలించివుండొచ్చు. ఇతడిని అరెస్ట్ చేసి విచారించండి’’ అని చెప్పగా, సదరు పోలీసులు ఆ వ్యాపారిని ఖైదు చేశారు.

ఇంతసేపు శిలలాగ, మౌనంగా నిలబడివున్న కార్మికునికి తన కట్టెదుట జరుగుతోన్న అన్యాయాన్ని చూస్తూ, గమ్మున ఉండేందుకు కుదరలేదు. ‘‘డబ్బుల సంచిని ఇతను తీసుకోలేదు’’ అంటూ నోరు తెరచి నిజాన్ని చెప్పాలని ప్రయత్నిస్తుండగా, దేవుడు అతనికి మాట్లాడలేని విధంగా మార్చేశాడు.

‘‘నేను ఇచ్చేందుకు ఒక కారణం ఉంటుంది. అడ్డుకునేందుకు కూడ ఒక కారణం ఉంటుంది. ఆ ధనవంతుడు తప్పుడు మార్గంలో కూడబెట్టిన డబ్బును అవసరతలోనున్న నిరుపేదకు దొరికేవిధంగా చేశాను. ఇందువలన ఆ ధనవంతుని పాపాలు తగ్గిపోతాయి. ఆ నింద వ్యాపారిపై పడేందుకు చేయడానికి వెనుక కూడ ఒక కారణం ఉంది. ఈరోజు అతను బయలుదేరినట్లయితే, అతను పయనించే నౌక తుఫానులో చిక్కుకుని, తల్లక్రిందులయ్యే ప్రమాదం ఉంది. దాని నుంచి అతడిని కాపాడేందుకు తాత్కాలికంగా అతనిపై దొంగముద్ర వేయించి, చెఱసాలకు పంపించడం జరిగింది. నా లెక్కలు అన్నింటి వెనుక ఓ కారణం ఉంటుంది’’ అని వివరించాడు ఆ భగవంతుడు.

ఆ కార్మికునికి నిజం అవగతమయ్యింది. ●




Power of Trust
India's Most Trusted
Dhoti Brand
RAMRAJ
CULTURE CLUB®
MATCHING DHOTIS ● SHIRTS
SCAN QR CODE FOR
STORE LOCATION
Shop Online @ www.ramrajcotton.in


RAMRAJ ©
PRESTIGE WHITE FABRICS
SCAN QR CODE FOR
STORE LOCATION


Culture India™
TRADITIONAL KURTA•DHOTI
RAMRAJ
INFUSE CULTURE IN EVERY CELEBRATION WITH THE PERFECT WEAVE.
Step into every celebration with grace, class, and elegance in a Ramraj Kurta, crafted for comfort and tailored for every occasion. Made using traditional weaving techniques, our kurtas are the perfect choice for unforgettable moments!
SCAN QR CODE FOR STORE LOCATION
Power of Trust
India's Most Trusted Dhoti Brand
India's Most Attractive Brands
India's Most Attractive Dhoti Brands

# Kokhila®

## WOMEN'S INNERWEAR

By

RAMRAJ©

Comfort That Perfect INSIDE



www.ramrajcotton.in

మీ ఇంటికే రావలెనా?
రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

**చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :**
**ఫోన్ :**
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay
Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**



## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |



## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు

(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

**రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి**
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**

# తిరస్కరించడానికి కారణం!



ఒక కొండపైన గ్రామంలోనున్న పురాతన దేవాలయంలో, ఒకతను పారిశుద్ధ్య కార్మికునిగా విధులను నిర్వహిస్తున్నాడు. అక్షరజ్ఞానం లేని 30 యేళ్ళ వ్యక్తి. రోజూ ఒకేవిధంగా ప్రొద్దుటనుంచి సాయంత్రం వరకు, ఆ దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరచడం అతనికి విసుగ్గా అనిపించింది.

చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆ దేవాలయాన్ని చూసేందుకు ఎంతోమంది యాత్రీకులు, భక్తులు వస్తుంటారు. వాళ్ళను దేవాలయంలో త్రిప్పి చూపుతూ, దానికి చెందిన చారిత్రక వివరాలను వివరించేందుకు ఐదుగురు గైడ్స్ ఉన్నారు. వాళ్ళలాగ తను కూడ ఒక గైడ్‌లాగ మారితే బాగుంటుందని అతను ఆశించాడు. రోజూ ముప్పైమంది మనుషులతో మాట్లాడటం అలసట కలిగించదని అతను భావించాడు. దేవాలయ కార్యనిర్వాహక అధికారికి తన కోరికను తెలియజేశాడు.

అందుకు సదరు అధికారి, ''నీకు అక్షరం ముక్క తెలియదు. వచ్చిన భక్తులతో నాగరికంగా మాట్లాడటం నీకు చేతగాదు. నువ్వు ఎప్పటికీ గైడ్‌గా మారేందుకు కుదరదు''అని అన్నాడు. అధికారి మాటల్ని విన్న అతనికి అవమానకరంగా అనిపించింది. ''నాకు ఈ పని నచ్చలేదు. రాజీనామా చేసి వెళ్ళిపోతున్నాను''అని అన్నాడు.

అతని నిర్ణయాన్ని విన్న దేవాలయ కార్యనిర్వాహక అధికారి అతడిని సమాధానపరిచాడు. ''బిడ్డా! ఇక్కడ నీకు పనితోపాటు భోజనాన్ని కూడ అందిస్తున్నాము. బస చేసేందుకు ఒక ఇంటిని ఇచ్చాము. జీతం ఇస్తున్నాము. వీటన్నింటినీ వద్దంటూ బయటకు వెళితే, నువ్వు చాలా కష్టపడాల్సివుంటుంది''అంటూ వివరించాడు.

ఆ యువకుడు మంకుపట్టుతో, ''మనస్సుకు నచ్చని ఒక పనిని చేయడం కంటే, బయటకెళ్ళి కష్టపడేందుకు నేను సిద్ధంగా ఉన్నాను'' అని జవాబిచ్చాడు. అతని వస్తువులంటూ కొన్ని దుస్తులు మాత్రమే ఉన్నాయి. వాటిని సంచిలో పెట్టుకుని బయలుదేరాడు. ఓ మంచి ఉద్యోగములో చేరాలనేది అతని ఆశ.

ప్రధాన రహదారిని చేరుకుని, ప్రక్కనున్న నగరానికి వెళ్ళి, ఏదైనా పని వెదుకుదామనుకుంటూ నడవడము మొదలుపెట్టాడు. మండుటెండలో ఎక్కువసేపు నడవడంతో అలసటగా అనిపించింది. విపరీతమైన దాహంగా అనిపించింది. మంచినీళ్ళు త్రాగేందుకు కుదరడం లేదు. అప్పుడు అతని మనస్సులో ఒక ఆలోచన తలెత్తింది. నగరం నుంచి దేవాలయానికి వచ్చే మార్గంలో ఒక్క అంగడి కూడ లేదు. ఇక్కడ ఒక అంగడిని పెట్టినట్లయితే, దేవాలయానికి వచ్చి పోతుండే భక్తులకు ఖచ్చితంగా ఉపయుక్తంగా ఉంటుందని భావించాడు.

రహదారి ప్రక్కన బాగా చెట్లు వున్న ఒక చోటును బాడుగకు తీసుకుని, అక్కడ ఒక చిన్న అంగడిని ప్రారంభించాడు. కొంచెం ఆదాయం పెరగడంతో ఆ చోటును కొనుక్కుని, అంగడిని పెద్దదిగా చేశాడు. పండ్లరసాల దుకాణం, కాఫీకొట్టు, బేకరీ, భోజనశాల అంటూ ఆ చోటును అభివృద్ధి చేశాడు. కొన్ని సంవత్సరాలలో అతని భోజనశాల ప్రసిద్ధి చెందడంతో ప్రక్కనున్న నగరంలో ఒక శాఖను ప్రారంభించాడు. అతని దగ్గర 50 మందికి పైగా పనులను చేస్తున్నారు.

ఒకరు ఐశ్వర్యవంతులైతే, వారిని వెదుక్కుంటూ బ్యాంకు అధికారులు వస్తుంటారు కదా! అతడిని వెదుక్కుంటూ వచ్చిన ఒక బ్యాంకు అధికారి, తమ బ్యాంకులో ఖాతాను ప్రారంభించి డబ్బులను పొదుపు చేయమని చెప్పాడు. బ్యాంకు పత్రాన్ని తీసుకున్న అతను, వాటిపై సంతకాన్ని పెట్టకుండా వేలిముద్రను వేయడాన్ని చూసిన బ్యాంకు అధికారికి ఆశ్చర్యంగా అనిపించింది. ''చదవడం, వ్రాయడం కూడ తెలియకుండా మీరు ఇంతగా సంపాయించారే ? ఒకవేళ మీరు చదువుకున్నట్లయితే, ఎలాగ ఉండేవారో కదా!''అని ప్రశ్నించాడు.

''యాత్రీకులకు గైడ్‌లాగ ఉంటూ సాధారణమైన జీవితాన్ని జీవిస్తుండేవాడిని''అంటూ ప్రశాంతముగా చెప్పాడు అతను. జీవితంలో నిరాకరించబడటం కూడ అభివృద్ధికి కారణంగా ఉంటోంది.

ఇది ఇంకొక తిరస్కారానికి సంబంధించిన కథ. ఒక యువకుడు ఏడు ముఖాముఖిలకు హాజరై తిరస్కరించబడ్డాడు. అన్నింటిలో సగందాకా చేరుకున్న అతడిని, ఏదో ఒక దశలో వెనక్కి పంపిస్తున్నారని, జీతం తక్కువైనా ఫర్వాలేదు; ఏ ఊరులో ఉద్యోగమైనప్పటికీ ఫర్వాలేదు అని చెప్పినప్పటికీ, అతనికి ఎటువంటి ఉద్యోగ అవకాశం లభించలేదు.

నేడు ఎనిమిదవ ముఖాముఖి. అంతకుముందు అతడిని నిరాకరించిన సంస్థలకంటే చాలా పెద్ద సంస్థ ఇది. 'చిన్న చిన్న సంస్థలే నాకు ఉద్యోగ అవకాశాన్ని అందించలేదు. ఈ సంస్థవాళ్ళు మాత్రం నాకేమి ఉద్యోగాన్ని ఇస్తారు?'అనే విరక్తి భావనతో అతను ముఖాముఖికి హాజరయ్యేందుకు ఇష్టపడలేదు. అయితే అతని స్నేహితులు అతడిని ప్రోత్సహించారు. అతని చేత చక్కని దుస్తులను ధరింపజేసి, సర్టిఫికెట్స్‌ను ఫైల్లో పెట్టి, అతనితో ఆశావహదృక్పథంతో మాట్లాడుతూ, ఆ సంస్థ వరకు పిలుచుకొచ్చారు. 'నన్ను అభిమానిస్తోన్న నా స్నేహితులందరూ నాపై నమ్మకాన్ని కోల్పోకుండా ఉన్నారు. వాళ్ళ నమ్మకాన్ని నేను ధ్వంసం చేయకూడదు. అలాగే నేను కూడ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకూడదు'అనే దృఢచిత్తంతో అతను ఆ సంస్థ కార్యాలయంలోకి అడుగు పెట్టాడు.



మొట్టమొదట పరీక్ష నిర్వహించబడింది. పరీక్ష వ్రాసేందుకు అతనికి ఇవ్వబడిన కంప్యూటర్ పని చేయలేదు. ఆ సంస్థకు చెందిన కంప్యూటర్ ఇంజినీర్ వచ్చి, దానిని బాగుచేసేంతవరకు, అతను ఓర్పుగా వేచియున్నాడు. అందరూ ఒక గంటపాటు వ్రాసిన పరీక్షను అతను అరగంటలో పూర్తి చేశాడు. అతనికి అధిక సమయాన్ని ఇస్తామని సంస్థ అధికారులు చెప్పగా 'నేను ముగించివేశాను'అని జవాబు చెప్పి, వాళ్ళను ఆశ్చర్యపరిచాడు.

పరీక్షలు ముగిసిన తరువాత అతను హాల్లోకి ప్రవేశించగానే, గ్రూప్ డిస్కషన్ మొదలయ్యింది. అతను చేరాల్సిన బృందంలోనున్నవారు, అంతకుముందే డిస్కషన్‌ను ప్రారంభించినప్పటికీ, అతను ఎటువంటి ఆందోళన లేకుండా, అక్కడ కూర్చుని మాట్లాడసాగాడు.

ఆ గ్రూప్ డిస్కషన్ ముగియగానే 20 మందిని ఎంపిక చేసి, ముఖాముఖి అంటూ ప్రకటించారు. అందరినీ హాల్లో వేచియుండమని చెప్పి, ఒక గంట తరువాతే ఎంపికైన 20 మంది పేరులను ప్రకటించారు. 19 పేర్లను చదివేంతవరకు అతని పేరు ప్రకటించబడలేదు. 'ఇది నాకు ఎనిమిదవ తిరస్కారం'అని అతను అనుకుంటున్న సమయంలో 20 వ పేరుగా అతని పేరు ప్రకటించబడింది.

ఆ తదనంతరం ముఖాముఖి. అంతకు ముందు ముఖాముఖికి బయలుదేరుతున్నప్పుడు ఎన్నో విధాలుగా సిద్ధపడి వెళ్తుండేవాడు. ఆ యా సంస్థలను గురించి, అతను చేయాల్సిన పనిని గురించి, ఎన్నెన్నో విషయాలను తెలుసుకుని వెళ్తుండేవాడు. ప్రశ్నలు అడిగినప్పుడు వెనువెంటనే తగిన సమాధానాలను చెబుతుండేవాడు. ఈసారిమాత్రం, ఈ ఉద్యోగ ప్రయత్నమే వద్దనుకున్నందువల్ల ఏ విషయాలను చదివి తెలుసుకోలేదు. అందువలన ముఖాముఖిలో ప్రశ్నలు అడిగినప్పుడు, తన మనస్సులో తోచినవిధంగా జవాబులు చెప్పాడు. అతని సమాధానాలు, ముఖాముఖిని నిర్వహించిన అధికారులు అందరికీ నచ్చాయి. ముఖాముఖి ముగియగానే, ఐదుగురికి మాత్రమే ఉద్యోగాలు లభించాయి. అందులో అతని పేరు మొదటి స్థానంలో ఉంది. ఎదురుచూడనివిధంగా అతని సొంతూరులోనే మంచి జీతంతో కూడిన ఉద్యోగం లభించింది.

ఇంతటి మంచి అవకాశాన్ని పొందేందుకే గతంలో నిరాకరించబడ్డాననే విషయాన్ని అతను అవగతం చేసుకున్నాడు. కాబట్టి ఏ విషయంలోనైనా తిరస్కారం ఎదురైతే, వ్యథాభరితులైపోరాదు. ●



# కాలం యొక్క చేతులలో ఉన్నది!

అతను ఒక దేశానికి యువరాజు. గొప్ప వీరుడు. అతని కత్తి యుద్ధానికి ఎదురు నిలబడి ఏ ఒక్కరూ పోరాడలేరన్నది నిజం. అంతటి గొప్ప వీరుడు. ఒకసారి అతను రాజభవనంలో కత్తియుద్ధం శిక్షణ పొందుతున్నప్పుడు, ఒక ఎలుక అతనికి అడ్డంగా పరుగులు పెట్టింది. వెంటనే దానిపైకి తన కత్తిని విసిరేశాడు. ఆ ఎలుక చాకచక్యంగా తప్పించుకుంది. మరలా దానిని వెంబడించి కత్తిని విసిరాడు. అయినప్పటికీ అది మరలా తప్పించుకుని కలుగులోకి దూరింది.

అప్పుడు యువరాజు వేదనాభరితుడైపోయాడు. సరిగ్గా అప్పుడు అటువైపుకు వచ్చిన రాజు, ''ఎందుకు యువరాజా, శోకవదనంతో ఉన్నారు?''అని ప్రశ్నించాడు. ''ఈ ప్రపంచమే నా కత్తి విసురుడుకు ఎదురొడ్డి నిలబడలేదు. కానీ, ఒక సాధారణమైన ఎలుకను నేను కత్తితో చంపలేకపోయానే?''అంటూ విరక్తిభావనతో చెప్పాడు యువరాజు. అతని మాటలను విన్న రాజు నవ్వుతూ, ''ఎలుకను చంపడానికి కత్తి యుద్ధ శిక్షణ ఎందుకు? ఒక పిల్లి చాలుగా? ఈవిధంగా భావిస్తూ నీ యొక్క కత్తియుద్ధ నైపుణ్యాన్ని ఏమాత్రం కించపరుచుకోవద్దు''అని చెప్పాడు.

రాజభవనానికి ఒక పిల్లి తీసుకునిరాబడింది. ఆ పిల్లి ఎలుకను వేటాడేందుకు ప్రయత్నించింది. అయినప్పటికీ, ఆ పిల్లి ఎలుకను ఏమీ చేయలేకపోయింది. ఇప్పుడు యువరాజుతోపాటు రాజు కూడ వేదనాభరితుడైపోయాడు.

వెంటనే ముందుకొచ్చిన మంత్రి, ''మనదేశంలోని పిల్లులు లాభం లేదు. ఇతర దేశాలలోనున్న పిల్లులు బ్రహ్మాండంగా ఉన్నాయి. అది పిల్లినా లేక పులినా అని భయపడేంత స్థాయికి ఎత్తుగా ఉంటాయి. వాటిని రప్పించుదాం. ఈ ఎలుక ఖచ్చితంగా వాటికి దొరుకుతుంది'' అని చెప్పాడు. అలాగే ఇతర దేశాల నుంచి పిల్లులు తీసుకునిరాబడ్డాయి. అయితే వాటినుంచి కూడ ఆ ఎలుక తప్పించుకుని తిరుగాడసాగింది. చెప్పాలంటే, ఆ పిల్లుల ముందే భయం లేకుండా తోకాడించుకుంటూ తిరుగసాగింది.

'ఒక సాధారణమైన ఎలుకకు ఇంతటి సామర్థ్యమా?' అంటూ అందరూ నోరెళ్లబెట్టగా, అక్కడున్న రాజభవన కాపలాదారుడు, ''యువరాజా! ఈ ఎలుకను చంపడానికి ఇతర దేశాల పిల్లులు ఎందుకు? మా ఇంటి పిల్లి చాలు''అని చెప్పాడు.

ఆ కాపలాదారుని మాటలను విన్న యువరాజు నవ్వుతూ, ''రాజభవనంలోని పిల్లి, ఇతర దేశాల పిల్లులు చంపలేని ఎలుకను మీ ఇంటి పిల్లి చంపుతుందా?''అని అన్నాడు. అయినప్పటికీ, ''దానిచేత కూడ ప్రయత్నం చేయించుదాం. తీసుకుని రా''అని ఆనతిచ్చాడు.

ఇంటికెళ్ళిన కాపలాదారుడు, తమ ఇంట్లోనున్న పిల్లిని ఎత్తుకుని వచ్చాడు. ఆ పిల్లి, సదరు ఎలుకను ఒకే ఒక గెంతులో పట్టుకుంది. యువరాజుకు అమితాశ్చర్యం. ''ఇదేమి వింత? ఇతర దేశాల పిల్లులలో, మన రాజభవన పిల్లుల దగ్గరలేని శక్తియుక్తులు ఈ సాధారణ

ఎలుకకు ఎలాగ వచ్చాయి? ఏవిధంగా శిక్షణ ఇస్తూ ఈ పిల్లిని పెంచావు?'' అంటూ ఆ కాపలాదారుడిని ప్రశ్నించాడు యువరాజు.

అందుకు ఆ కాపలాదారుడు ప్రశాంత వదనంతో, ''యువరాజా! ఈ పిల్లికి నేను ఎటువంటి శిక్షణ ఇవ్వలేదు. దీనికి ఏమంత ప్రతిభా పాటవాలు లేవు. మా పిల్లికి విపరీతమైన ఆకలి. అందుకే అది ఎలుకను పట్టుకుంది''అని చెప్పాడు. యువరాజుకు నిజం అవగతమయ్యింది. రాజభవనములోని పిల్లి బాగా తిని, క్రొవ్వు పేరుకుపోవడం వలన, దానికి వేటాడి ఎలుకను పట్టుకోవాలనే ఆవశ్యకత లేదు. ఇతర దేశపు పిల్లులకు కూడ ఇదే విధమైన పరిస్థితి. మరి, అవి ఆ ఎలుకను ఎందుకు పట్టుకుంటాయి?

ఏ పనినైనా విజయవంతంగా చేసి ముగించేందుకు మొట్టమొదట దానిని సాధించాలనే ఆతృత ఉండాలి. అప్పుడే దానిని చక్కగా, సంపూర్ణముగా చేసేందుకు కుదురుతుంది.

ఒక్కొక్కరోజు ప్రాతఃకాలాన్నే నిద్ర లేస్తున్నప్పుడు, మన జీవనాధారం కోసమైన కారణాలను వెదకాలి. ఒక్కొక్కరోజు నిద్ర పోయేందుకు సిద్ధపడుతున్నప్పుడు, ఆరోజు మనం తృప్తికరంగా జీవించామనే విషయానికి సంబంధించిన కారణాలను వెదకాలి. ఒక్కొక్క కారణములో నమ్మకం, ప్రేమాభిమానాలు, కలలను మనస్సులో పెట్టుకుని నిరంతర ప్రయత్నాలు చేస్తున్నప్పుడు, ఖచ్చితంగా సంతోషానందాలతో జీవించవచ్చు. మన చుట్టూవున్న పరిస్థితులలో సందిగ్ధతలు ఉండవచ్చు. మన చుట్టూవున్న మనుషుల మనస్సులు భయాందోళనలతో నిండిపోయివుండవచ్చు. అయితే, అటువంటి విషయాలు ఏవీ మన మనస్సులోకి ప్రవేశించకుండా చూసుకోవాలి.


ఆసక్తికరమైన ముల్లా కథ ఒకటి ఉంది. పెళ్ళయిన కొత్తలో ముల్లా, తన యువప్రాయపు భార్యతో సముద్ర పయనం చేశాడు. ఆ పయనం చాలా సంతోషకరంగా అనిపించింది. అకస్మాత్తుగా సముద్రంలో అల్లకల్లోలం. సముద్రంలో పెద్ద పెద్ద అలలు ఎగిసెగిసిపడుతూ నౌకను అటుఇటు ఆడించసాగాయి. నౌకలో ప్రయాణం చేస్తోన్న వాళ్ళందరూ 'ఇంతటితో మన జీవితానికి ముగింపే'అనే భావనకు వచ్చేశారు. కొందరు భయంతో ప్రార్థనలు చేస్తుండగా, మరి కొందరు భీతిల్లిపోయి అటుఇటు పరుగులు పెట్టసాగారు. ప్రతి ఒక్కరూ భయాందోళనలలో మునిగిపోయి, ఏమి చేయాలో తెలియక శోకసముద్రంలో మునిగిపోతున్నారు.

ముల్లా మాత్రం ఎప్పటిలాగానే సంతోషంగా ఉన్నాడు. అతని భార్యకు సందిగ్ధంగా ఉంది. ''ఇంత గందరగోళం జరుగుతుంటే, మీకు భయం వేయడం లేదా?''అని అడిగింది.

వెంటనే కోపగించుకున్న ముల్లా, తన నడుముకు తగిలించుకున్న ఒరలోనుంచి కత్తిని తీసి, ఆమె మెడపై ఒత్తిపెట్టి గుర్రుమని చూశాడు. అయితే అతని భార్య ఏమాత్రము భయపడకుండా మౌనముద్రను దాల్చింది. ''ఈ కత్తి నిన్ను చంపేస్తుందని నీకు భయంగా అనిపించడంలేదా?''అని అడిగాడు. అందుకు అతని భార్య, ''కత్తి చంపేయగలదు. కానీ, దానిని పట్టుకున్నది నా ప్రియమైన భర్త చేయి కదా? ఆయన నన్ను చంపరనే విషయం నాకు తెలుసు''అని జవాబిచ్చింది.

ముల్లా తన కత్తిని మరలా ఒరలో పెట్టుకుని, నిదానముగా చెప్పాడు, ''నా మనస్సు కూడ అదేవిధంగా ఆలోచిస్తుంటుంది. ఈ సముద్రం మనలను ముంచేయగలదు. ఈ అలలు మనలను తలక్రిందులుగా పడేసి చంపేయగలవు. కానీ, వీటిని నిర్వహిస్తుండే ఆ భగవంతుడు కరుణామయుడు. ఆయన నన్ను చంపడనే నమ్మకంతోనే నేను భయపడకుండా ఉండగలుగుతున్నాను. ఆ నమ్మకమే నా యొక్క బలం.''

మన పయనం ఏదిశగా వెళ్ళాలి, మన లక్ష్యం ఏమిటి, మనం దానిని సాధించగలమా? లేదా? అనే విషయాలను తీర్మానిస్తుండేది కాలమే. కాలం మారుతున్నప్పుడు అన్నీ మారుతుంటాయి. కొన్ని విషయాలు మంచిగానే మారవచ్చు; కొన్ని విషయాలు దారుణంగా మారవచ్చు. దేనినైనా సాధించాలనే తపనతో, దానిని సాధించగలమనే నమ్మకంతో, పయనాన్ని కొనసాగించడమే మన పని. అది మనలను లక్ష్యం దగ్గరకు పిలుచుకుని వెళుతుంటుంది. మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు, కాలం యొక్క విలువను గ్రహించి, ముందుకు సాగుతుండాలి. ●




RAMRAJ

# మనలను దృఢపరుస్తుండే కారణాలు!



చెట్లను నరుకుతుండే కార్మికునికి ఒక వారంపాటు ఒకేవిధమైన కల వస్తోంది. 5347 అంటూ ముగుస్తోన్న 10 అంకెల సంఖ్య మాటిమాటికీ ఆ కలలో పలుచోట్ల అతనికి కనబడుతోంది. అతను తన గొడ్డలితో, ఆ సంఖ్య వ్రాయబడివున్న ఒక చెట్టును నరుకుతున్నాడు. ఆ చెట్టులోనున్న ఒక నిధి నుంచి బంగారపు నాణేలు వర్షం లాగ కురుస్తున్నాయి.

ఆవిధంగా వానలాగ బంగారు నాణేలు కురుస్తున్నప్పుడు, అతను దిగ్భ్రాంతితో నిద్ర లేస్తుంటాడు. తన గుడిసెలో దోమలకాటుకు తట్టుకుంటూ నిద్రపోతోన్న తన పిల్లలవైపు వేదనతో చూస్తుంటాడు. ఆ తరువాత అతనికి చాలాసేపు నిద్రే పట్టేదికాదు.

కలలో కనిపిస్తోన్న ఆ సంఖ్యకు వెనుకనున్న అర్థం తెలియక అతను ఆందోళన చెందాడు. మరుసటిరోజు కట్టెలను విక్రయించి, దుకాణంలో బియ్యం కొనుక్కునేందుకు వెళ్ళాడు. దుకాణం ముందు ఉన్న బల్లపై లాటరీ చీటీలు పేర్చబడివున్నాయి. దేశ రక్షణ దళాల కోసం నిధిని సేకరించేందుకు ప్రభుత్వమే ఆ లాటరీ చీటీలను విక్రయిస్తోంది. మొదటి బహుమతి కోటి రూపాయలు. దుకాణాదారుడు బియ్యాన్ని తూకం వేస్తున్నప్పుడు, ఇతను యధేచ్ఛగా ఆ లాటరీ చీటీలను చూశాడు. పైనున్న లాటరీ చీటిపై అతను కలలో చూసిన అదే 10 అంకెల సంఖ్య. మనస్సులో ఏదో మెరుపు మెరిసినట్లుగా అనిపించగా, వెంటనే ఆ లాటరీ చీటిని కొనుక్కున్నాడు. కోటి రూపాయల ప్రథమ బహుమతి అతనికే లభించింది.

ఒకరి జీవితంలో జరుగుతుండే అన్ని విషయాలకు, అందుకు తగిన కారణాలు ఉంటుంటాయి. ఇటువంటి మంచి విషయాలు మాత్రమే కాదు, దారుణమైన విషయాలు కూడ ఎదురవుతుంటాయి. అవి మనలను ఏవిధంగా మార్చేస్తున్నాయనే కారణాలను తెలుసుకోవడం అత్యంతావశ్యకం.


జీవితంలో, అన్నింటికీ ముందస్తుగా సిద్ధపడటం అత్యంతావశ్యకం. పరీక్షలకు, ముఖాముఖి, ఒక ఉద్యోగంలో చేరేందుకు అంటూ అన్నింటికీ మనం ఎక్కువకాలంపాటు శిక్షణ పొంది, సిద్ధపడాల్సివుంటుంది. చెప్పాలంటే, ఒక వివాహ మహోత్సవానికి వెళ్తున్నప్పుడు కూడ మనం చక్కగా అలంకరించుకునే వెళ్తుంటాము. అయితే జీవితంలో అనుకోకుండా ఎదురుపడుతుండే పలు విషయాలకు మనం సిద్ధపడటం లేదు. కానీ. జీవితములో ఎదురవుతుండే క్లిష్టమైన పరిస్థితులే మనలను అందుకు సిద్ధపరుస్తుంటాయి. అపజయాలతో చేదు అనుభవాలను అనుభవించినప్పుడే, విజయం యొక్క తీయదనాన్ని మనం ఆస్వాదించగలము. అధికమైన సమస్యలను ఎదుర్కొన్నప్పుడే, పరిష్కారాలతో ప్రశాంతతను వెదికే మానసిక బలం అందుతుంటుంది. ఆకర్షణీయమైన బంగారు నగలను చూసి సంతోషిస్తుంటాము. వాటిపైనున్న డిజైన్‌లను చూసి ఆశ్చర్యంలో మునిగిపోతుం



టాము. అయితే అటువంటి అందమైన ఆకృతిని కల్పించేందుకు బంగారాన్ని నిప్పులో కరిగించివుంటారనే విషయం పలువురికి తెలియదు. ఆ నిప్పుమంటలను తట్టుకున్నందువలననే బంగారం అందమైన ఆభరణంలాగ మారిపోతోంది. బాధలను భరించినప్పుడే బలం చేకూరుతుంటుంది.

అపజయం, వేదన, నష్టం మొదలైనవే ఒక మనిషిని దృఢమైన వ్యక్తిగా మార్చేస్తుంటాయి. వాటిని ఎదుర్కొంటున్నప్పుడు నానా ఇబ్బందులు పడుతుంటాము. అయితే వాటిని దాటిన తరువాత మానసికబలం లభిస్తుంటుంది. గాలికి అటుఇటు ఊగుతుండే చెట్టే, కాలగమనంలో దృఢమైనదిగా మారిపోతుంటుంది. క్లిష్టమైన పరిస్థితులు ఎక్కువకాలంపాటు ఉండవు. అయితే ఆ యా కష్టాలను దాటుకుని వస్తుండేవారు స్థిరచిత్తంతో ముందుకు సాగుతుంటారు. జీవితములో అన్ని విషయాలు మన అదుపాజ్ఞలలో ఉండవనేది నిజం. ఆ విధంగా ఉండాల్సిన అవసరం లేదనే విషయాన్ని వారే అవగతం చేసుకుంటుంటారు. 'జీవితం అనేది 10 శాతం మనకు ఏమి జరుగుతున్నాయనే విషయాలను అనుసరించి, 90 శాతం మనం వాటిని ఏవిధంగా ఎదుర్కొంటున్నామనే విషయాన్ని అనుసరించి ఏర్పడుతుంటుంది'అంటూ ఒక హితోక్తి ఉన్నది. జీవితాన్ని చక్కగా అర్థం చేసుకుని, పురోగతికి ఈ సమస్యలు సాయపడుతుంటాయి.

'మనవల్ల కానిది ఏదీ లేదు'అంటూ ఒకవిధమైన అలక్ష్య ధోరణితో కొంతమంది ఉంటుంటారు. ఏదైనా సాధించగలననే అహం కొందరిలో గూడు కట్టుకుని ఉంటుంటుంది. వాటన్నింటినీ ప్రక్కకు నెట్టి, 'ఎవరికైనా ఏమైనా జరుగవచ్చు, జాగ్రత్తగా ఉండు'అంటూ హెచ్చరించేందుకే సమస్యలు, అపజయాలు ఎదురవుతుంటాయి. ఒకరి యొక్క లక్షణాలను మార్చివేసి, సదరు వ్యక్తిని దయాదాక్షిణ్యాలు, అణకువతో కూడిన వ్యక్తిగా మార్చేస్తుంటాయి. మనము పలు విధాలైన పాత నమ్మకాలతో జీవిస్తున్నాము. ఆ నమ్మకాలే ఈ సమస్యలను పారద్రోలుతుంటాయి. దేనినైనా సాధారణ దృక్కోణంతో కాకుండా విభిన్నముగా చూస్తూ పరిష్కారాన్ని కనుగొనడాన్ని ఇవి నేర్పిస్తుంటాయి. సమస్యల నుంచి బయటపడి, తాత్కాలికమైన సంతోషానందాలను వెదకడంపట్ల పలువురు తమ దృష్టిని కేంద్రీకరిస్తుంటారు. సమస్యలను పరిష్కరించి, నిరంతరమైన సంతోషానందాలను అన్వేషించాలనే విషయాన్నే మనం వీటి ద్వారా గ్రహించగలుగుతున్నాము.




జీవితంలో కొంతమంది ఎప్పుడూ ఖచ్చితంగా ఉంటుంటారు. కానీ, ఖచ్చితత్వాన్ని వెదకడం కంటే పురోగమన మార్గాన్ని వెదకడమే ముఖ్యమనే విషయాన్ని క్లిష్టపరిస్థితులు మనకు నేర్పిస్తుంటాయి. మనం దేనిని చేసినప్పటికీ, అందులో పురోగమించాలి. ప్రతి రోజూ చిన్న చిన్న పురోగమనాలే మనలను ఏ విషయంలోనూ తప్పులు చేయకుండా అత్యుత్తమంగా కార్యనిర్వహణ చేయిస్తుంటాయి. పలువురు ఈవిధంగా పురోగతిని సాధించకుండా స్తబ్దంగా ఉండిపోతున్నారు. తత్ఫలితంగా ఒక దశలో వారు పాతపంచాంగంలాగ మారిపోతుంటారు. అందువలన ఇతరులతో పోటీ పడలేక ఓడిపోతుంటారు. ఆ బాధను అందిస్తోన్న జీవితం, వారికి పాఠాన్ని బోధిస్తుంటుంది. ఒక పనిని చేస్తున్నప్పుడు తృప్తిగా అనిపించనప్పుడు, మామూలు పనులలో ఇతరులతో పోటీ పడలేనప్పుడు, 'మనం అభివృద్ధిని సాధించాలి'అనే భావన మన మనస్సులో సహజంగా తలెత్తుతుండాలి. లేకపోతే, మొరటు దెబ్బలతో జీవితం దానిని అవగతం చేస్తుంటుంది.


అపజయాలు, వేదనలు, సమస్యలను ఎక్కువగా ఎదుర్కొన్న వారే ఎదుటివారిని కరుణార్ద్ర హృదయంతో చూస్తుంటారు. ఎదుటివారి సమస్యలను చెవియొగ్గి వింటుంటారు. మానవీయతతో ఉంటుంటారు. ఎందుకంటే, ఒక సమస్యో, అపజయమో ఒక మనిషిని ఏవిధంగా పీడిస్తాయనే విషయం వారికి అనుభవపూర్వకంగా తెలుసు. ఒక్కొక్కరికి మూడు విధాలైన ముఖాలు ఉంటుంటాయి. ఒకటి, వారు ఈ ప్రపంచానికి చూపించే ముఖం. రెండు, తమ బంధుమిత్రులకు చూపించే ముఖం, మూడు, ఎవ్వరికీ చూపించని అంతరంగ ముఖం. అదే నిజమైనది. ఎన్నెన్నో సమస్యలను, కష్టనష్టాలను ఎదుర్కొన్న వ్యక్తిలో, ఈ మూడు ముఖాల మధ్యనున్న బేధం తగ్గడం మొదలవుతుంది. ఒకానొక దశలో ఆయన, తన యొక్క నిజమైన ముఖాన్నే ఈ ప్రపంచానికీ, బంధుమిత్రులకు చూపిస్తుంటాడు. అటువంటి అరమరికలు లేని మనస్సు, నిజాయితీ సదరు వ్యక్తికి సమాజంలో గౌరవ మర్యాదలను అందిస్తుంటాయి. ఆ గౌరవమర్యాదలే ఆయనకు పురోగతిని, విజయాలను అందిస్తుంటాయి.


RAMRAJ

# కలామ్
## రూపొందిన కారణం!

భారతదేశపు క్షిపణి మనిషి, యువకుల కలల నాయకుడు, పిల్లలు అమితంగా ఇష్టపడే మార్గదర్శి, మన భారతదేశాన్ని అగ్రరాజ్యంగా మార్చేయాలనే కలలు కనిన వ్యక్తి అంటూ పలువిధాలైన పొగడ్తలను పొందిన వ్యక్తి, అబ్దుల్ కలామ్. భారత రాష్ట్రపతి భవనంలోకి సామాన్యులూ రావచ్చనే నమ్మకాన్ని కలిగించిన వ్యక్తి.

తమ ప్రతిభతో పైకెదిగిన వ్యక్తి. విజయాలను ఒక్కొక్కటిగా కురిపించిన వ్యక్తి అని ఆయనను గురించి మనం జ్ఞాపకం చేసుకుంటుంటాము. అయితే ఎంతటి ప్రతిభాపాటవాలను కలిగివున్నప్పటికీ, కొన్నిసార్లు నిరాకరించబడవచ్చు. ఒకరి జీవితంలో ఎప్పుడూ విజయ పరంపరలు ఉండవనేది నిజం. కొన్ని కొన్ని సమయాలలో ఎదురుచూడని అపజయాలను ఎదుర్కోవలసి వుంటుంది. కలామ్‌కు కూడ జీవితంలో అటువంటి తిరస్కరణలు, అపజయాలు ఎదురయ్యాయి. అందువలననే ఆయన ఇంతటి కీర్తిప్రతిష్టలను పొందిన వ్యక్తిగా ఎదిగాడు.




విమానంలో పయనించాలనేది కలామ్ యొక్క చిన్ననాటి కల. ఆకాశములో పక్షులు రెక్కలు ఆడించుకుంటూ ఎగురుతుండటాన్ని ఆశ్చర్యముగా చూసిన కలామ్, తను విమానాన్ని నడుపుతున్నట్లుగా కలలు కన్నాడు. అందుకోసమే చెన్నై, అన్నావిశ్వవిద్యాలయంలో వైమానికయంత్రవిద్య (ఏరోనాటికల్ ఇంజినీరింగ్) చదువును చదివాడు. యంత్రవిద్య పట్టాను అందుకోగానే, ఒకే సమయంలో రెండు ఉద్యోగాలకు విన్నపించుకున్నాడు. ఒకటి, భారత వైమానిక దళంలో అధికారి ఉద్యోగం. ఇంకొకటి, రక్షణశాఖలో పరిశోధకునిగా ఉద్యోగం. రెండు అవకాశాలు.

అయితే కేంద్ర రక్షణశాఖ పరిశోధన మరియు అభివృద్ధి రంగానికి చెందిన ఉద్యోగానికి సంబంధించిన ముఖాముఖికి ఆయన ఏ మాత్రం ఆసక్తితో వెళ్ళలేదు. ఆయన దానిని సాధారణంగా భావించడం జరిగింది. అయితే వైమానిక రంగంలో చేరితే, ఆకాశంలో ఎగరాలనే తన కోరిక నెరవేరుతుందని భావించాడు. అయితే వైమానిక రంగానికి చెందిన పరీక్షలలో జ్ఞానసంపద కంటే, ఆకృతికే ప్రాముఖ్యత ఇవ్వబడింది. శారీరక దృఢత్వం, సంభాషణ మొదలైనవాటిని పరీక్షించారు. మానసికబలం, ఆత్మవిశ్వాసం అధికంగా ఉన్నప్పటికీ, ముఖాముఖి సందర్భంలో ఆయన గందరగోళానికి లోనయ్యాడు. 25 మంది వున్న బృందం నుంచి ఎనిమిదిమందిని మాత్రమే ఉద్యోగాలకు ఎంపిక చేసే తుదిపరీక్షలో ఆయన తొమ్మిదవస్థానంలో ఉన్నాడు. విమానంలో ఎగరాలనే ఆశ చేజారిపోయింది.

ఆ ఏమరుపాటును ఆయన జీర్ణించుకోలేకపోయాడు. అపజయముతో వేదనాభరితుడైపోయి, అక్కడ్నుంచి బయటపడ్డాడు. వైమానికదళం కార్యాలయానికి ప్రక్కనే, గంగానదీ తీరానున్న స్వామి శివానంద ఆశ్రమం ఆయనకు కనిపించింది. అక్కడకు వెళ్ళాడు. కలామ్ శోకవదనంతో ఉండటాన్ని చూసిన స్వామి శివానంద, అందుకైన కారణాన్ని అడిగాడు. భారత వైమానిక దళంలో ఉద్యోగాన్ని పొంది, ఆకాశంలో ఎగరాలనుకున్న తన చిన్ననాటి కల ముక్కలుముక్కలైపోవడాన్ని గురించి విరక్తి భావనతో స్వామివారికి కలామ్ వివరించడం జరిగింది.

అప్పుడు స్వామి శివానంద, ''విధివ్రాతను అంగీకరించు. జీవితం నీకు అందివ్వాలనుకుంటున్న వేరు అవకాశాలవైపుకు అడుగులు వేయగలవు. వైమానిక రంగములో అధికారిగా బాధ్యతలను స్వీకరించి, విమానమును నడపాలనేది నీకు విధించబడలేదు. ఈ అపజయమే నిన్ను, నీకోసం విధించబడిన మార్గంవైపుకు నడిపిస్తుంది'' అంటూ హితోపదేశం చేశాడు.

ఇంటికి చేరుకోగానే కలామ్‌కు రక్షణశాఖలో పరిశోధకునిగా ఉద్యోగం లభించింది. మరుసటిరోజే ఉద్యోగములో చేరాడు. ఆ తరువాత జరిగినది



అంతా చరిత్ర. భారత అంతరిక్ష పరిశోధనకు, భారత రక్షణ సైన్యం బలపడేందుకు ఆయన చేసిన కృషి మహత్తరమైనది.

ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషి చేశాడు.

అదేసమయంలో తన చిన్ననాటి కల నెరవేరి ఉన్నట్లయితే, ఆయన వైమానికి రంగంలో ఒక సాదాసీదా ఉద్యోగిగా విధులను నిర్వహించి, పదవీ విరమణ పొందడం జరిగేది. అయితే అందుకు తగిన ముఖాముఖిలో ఆయన ఎదుర్కొన్న నిరాకరణే, ఆయన భారత దేశపు గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగేవిధంగా చేసింది. భారతదేశపు అత్యున్నత బిరుదు 'భారతరత్న' ఆయన్ని వెదుక్కుంటూ వచ్చింది. భారతదేశపు ప్రథమ పౌరునిగా భారత రాష్ట్రపతి పదవీ బాధ్యతలను నిర్వహించడం జరిగింది.

కలామ్ జీవితం నుంచి మనం అర్థం చేసుకోవలసిన విషయాలు...ఒక అపజయముతో మన జీవితం ముగిసిపోవడం లేదు. మనం అనుకున్నట్లుగా అన్నీ జరిగినప్పటికీ అత్యుత్తమమైన భవిష్యత్తు లభించడం లేదు. జీవితంలో ఎదురవుతుండే సంఘటనల వెనుక ఏవో కొన్ని కొన్ని కారణాలు ఉంటుంటాయి.

అన్నీ సరిగ్గా జరుగుతున్నప్పుడు, మనం కారణాలను వెదకడం లేదు. మన ప్రయత్నం లేకుండానే మనం శ్వాసిస్తున్నాము; మన అదుపులో లేకుండా హృదయం స్పందిస్తోంది; శారీరక అవయవాలు తమ విధులను చక్కగా నిర్వహిస్తున్నాయి. అన్నీ ఎందువలన జరుగుతున్నాయనే కారణాన్ని మనం వెదకడం లేదు. ఎదురుచూసినది ఏదైనా జరుగకుండావున్నట్లయితే ఆందోళన చెందుతుంటాము.

అయితే అన్నీ ఏదో ఒక కారణం కోసమే జరుగుతున్నాయి. మనం, మన యొక్క అర్హతలను, ప్రతిభను అవగతం చేసుకోకుండా ఏదో ఒక చిన్న లక్ష్యాన్ని సాధించాలని అనుకుంటుంటాము. అప్పుడు విధి, మన లక్ష్యాన్ని నిరాకరించి, వేరొక పెద్ద లక్ష్యం వైపుకు తరుముతుంటుంది. ఆ కారణం గురించి తెలియకుండా మనం సందిగ్ధతకు లోనవుతుంటాం. అయితే దాని వెనుక ఒక కారణం ఉంటుంది.

విమానం నుంచి ఇద్దరు, గాలిగొడుగులను (ప్యారాచ్యూట్స్) తొడుక్కుని దూకుతున్నారు. ఒకరికి భూమ్యాకర్షణ శక్తిని గురించి తెలుసు. అంతరిక్షంలో తన పరిధిలో ఎగురుతుండే దేనినైనా భూమి తనవైపుకు లాక్కుంటుందనే విషయాన్ని గ్రహించిన అతను భూమిపైకి చేరుకుంటాడు. ఇంకొకతనికి ఈ విషయం తెలియదు. అయితే, అతను కూడ అదే వేగంతో భూమిని చేరుకుంటుంటాడు. మనకు కారణం తెలియకపోవడం వలన ఏ ఒక్కటీ కారణం లేకుండా జరగడం లేదు.

జీవితం అనేది ఒక పరీక్ష. మంచి అనుభవాలను, చెడు సంఘటనలను ఎదుర్కొని, మనం ఏవిధంగా దాటుకుని వస్తున్నామనే విషయమే మన భవిష్యత్తును తీర్మానిస్తూ ఉంటుంది. అటువంటి పరీక్షలను ఎదుర్కొని, దేశానికి అమోఘమైన సేవలను చేసిన ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ గారు కారణజన్ములే. ●


RAMRAJ కాటన్ భారతీయ సంస్కృతి

# తేటతెలుపు

భావనలు

THEATA TELUPU

తెలుగు మాసపత్రిక

సంపుటి - 7 సంచిక - 7

అక్టోబర్, 2024

విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు

**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు

**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు

**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ

తరు మీడియా (ప్రై) లిమిటెడ్

నెం : 10/55, రాజు స్ట్రీట్,

వెస్ట్ మాంబళం, చెన్నై - 600033.

email: contacttharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.



Published by

**K.R. NAGARAJAN**

Published from

10, Sengunthapuram, Mangalam Road

TIRUPUR-641604, TAMILNADU

Phone No : 0421- 4304106

Cell No : 98422 74137

# సంతోషానికి కారణాన్ని వెదకండి!



ప్రసిద్ధి చెందిన ఒక వంటమనిషి ఉన్నాడు. అతను వండుతుండే బిర్యాని రుచికి అందరూ బానిసలైపోతుంటారు. ఆయన నిర్వహిస్తోన్న ఒక చిన్న భోజనశాలముందు, జనం గుంపులుగుంపులుగా చేరిపోతుంటారు.

ఒక కార్యాలయంలో పని చేస్తుండే 50 మంది స్నేహితులు, ఒక సెలవురోజు ముందుగానే తెలియజేసి, అందరూ భోజనశాలకు చేరుకున్నారు. వాళ్ళు వచ్చినప్పుడు బిర్యాని వండటం జరుగుతుంది. ఆ బిర్యాని వాసన భోజనశాల పర్యంతం వ్యాపించడంతో, ఆ స్నేహ బృందానికి మరింత ఆకలిగా అనిపించింది. వాళ్ళందరూ ఎప్పుడో తినిన రుచికరమైన ఆహార పదార్థాలను గురించి మాట్లాడుకోసాగారు. ఈ బిర్యాని తినిన అనుభవాన్ని గురించి మరికొంతమంది చెప్పారు.

వంటలు పూర్తివగానే వాళ్ళందరికీ చిరునవ్వులతో భోజనాన్ని వడ్డించాడు సదరు వంటమనిషి. రుచికరమైన ఆ బిర్యాని వాసనను ఆస్వాదిస్తూ మొదటి ముద్దను నోట్లో పెట్టుకోబోతున్నప్పుడు, ఆ వంటమనిషి ఒక జాగ్రత్తను చెప్పాడు. ''బాస్మతి బియ్యాన్ని ఎంతో జాగ్రత్తగా శుభ్రం చేసిన తరువాతే బిర్యాని వండుతుంటాను. ఆవిధంగా శుభ్రం చేస్తున్నప్పుడు బియ్యంలోని రాళ్ళముక్కలను ఏరిపడేస్తూ ఉంటాను. అయితే బియ్యంలాగానే ఉంటుండే నాలుగైదు రాళ్ళు నా కంటికి కనబడకపోయివుండొచ్చు. కాబట్టి మీరు తినేప్పుడు ఏదైనా రాయి ఉండొచ్చు. కాస్తంత జాగ్రత్తగా తినండి''అని చెప్పాడు.

అంతే...అందరి వదనాలలో అప్పటివరకు ఉన్న ఉత్సాహము మాయమైపోయింది. ఆశగా తినేందుకు కూర్చున్నవారు, ఒక్కొక్క ముద్ద బిర్యానిని మెల్లగా, అత్యంత జాగ్రత్తతో తినడాన్ని మొదలుపెట్టారు. ఏదైనా చిన్న రాతిముక్క దంతాల కింద పడుతుందేమోననే సందేహం. ఒక్కొక్క ముద్దను తింటున్నప్పుడు, నోట్లో రాయి పడనప్పుడు 'హమ్మయ్య'అంటూ దీర్ఘశ్వాసను విడిచారు. తత్ఫలితంగా వారి యొక్క దృష్టి, బిర్యాని రుచిని, వాసనను పట్టించుకోలేదు. చెప్పాలంటే, ఆరోజు మిగతా రోజులకంటే రుచికరంగా బిర్యానిని వండటం జరిగింది. అయితే, ఏ ఒక్కరూ ఆ రుచిని పట్టించుకోవడమనేది జరుగలేదు. వాళ్ళందరీ దృష్టి చిన్నరాళ్ళ ముక్కలపైనే కేంద్రీకృతమైపోయింది.

భోజనం చేసేందుకు ముందు హుషారుగా మాట్లాడుకున్నట్లుగా, ఇప్పుడు మాట్లాడుకోవడం లేదు. ఆ భోజనశాల నిశ్శబ్దంగా ఉంది. 'మన నోట్లో రాయి చిక్కుకుపోకూడదు'అనే ఆందోళనే వారి యొక్క మనస్సులను ఆక్రమించివేసింది. ఆ బిర్యాని చివరి ముద్దను తినేటప్పుడు కూడ వాళ్ళ ఆలోచన ఆ దిశవైపే ఉంది.

భోజనాన్ని ముగించిన తరువాత అందరూ చేతులను కడుక్కుని కూర్చున్నప్పుడే, ఏ ఒక్కరికీ బిర్యానీలో రాళ్ళు లేవనే విషయం అర్థమయ్యింది. వెంటనే ఆ వంటమనిషిని పిలిచి, ఈ విషయాన్ని గురించి ప్రస్తావించారు. ''నా కంటపడని ఏమైనా రాళ్ళు అన్నంలో ఉంటాయేమోననే భావనతో మిమ్మల్ని హెచ్చరించాను. రాళ్ళు లేవంటే... సంతోషం''అని అన్నాడతను.

వాళ్ళందరూ ఒకరినొకరు చూసుకున్నారు. రాళ్ళను గురించిన భయంతో రుచికరమైన భోజనాన్ని సంతోషంగా తినలేకపోయామనే విషయాన్ని వాళ్ళందరూ అర్థం చేసుకున్నారు.

ఒక చిన్నారి తన మనస్సును స్వచ్ఛంగా పెట్టుకుని మనసారా నవ్వుతుంటుంది. సంతోషాన్ని అనుభవిస్తుంటుంది. మనం కూడ ఆవిధంగానే ఉండాలి. సంతోషాన్ని అవగతం చేసుకునేందుకు నూరు కారణాలు ఉన్నప్పటికీ, కలత చెందించే ఒకే ఒక కారణాన్ని పెట్టుకుని వేదనాభరితులైపోతుండటం తగదు. సంతోషానికి తగిన కారణాలను వెదికి వెదికి పట్టుకుని, ఎప్పుడూ సంతోషంగా ఉండేందుకు ప్రయత్నించాలి. జీవితంలో ప్రశాంతతకు తగిన సూత్రం ఇదే! ●

■ జీవితం అనేది నేర్చుకునేందుకైన ఒక అవకాశం. ఒక్కొక్క క్షణం మనం ఏదో ఒక విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాము. అది మంచి విషయం కావచ్చు; చెడు విషయం కావచ్చు; ఆ ఛాయిస్ మనదే.

■ సముద్రపు అలలు ఒకదాని తరువాత ఒకటి దూసుకొస్తూ, సముద్రతీరాన్ని తాకుతున్నట్లుగా, జీవితం కూడ కొనసాగుతూనే వుంటుంది. అన్ని అలలు ఒకేమాదిరిగా ఉండవు. ఒక్కొక్క అల కొత్త కొత్త అనుభవాలను అందిస్తుంటాయి. ఏమాత్రము దయ లేకుండా ఒక పెద్ద అల దూసుకొచ్చి లోపలకు లాక్కెళుతుంటుంది. మెల్లగా వస్తుండే ఒక అల, కాళ్ళను చక్కగా శుభ్రం చేసి వెళు తుంటుంది. ఏదీ ఎక్కువ సమయంపాటు ఉండవు.

■ జీవితం ఒక అందమైన బహుమతిగా మనకు అందించ బడుతోంది. కొందరు దానిని నూరేళ్ళపాటు అనుభవిస్తుంటారు. కొందరికి అది 60 యేళ్ళపాటైనా ఉండటం లేదు. ఆ బహుమతిని మనం ప్రతిరోజూ సంతోషానందాలతో ఆస్వాదిస్తుండాలి.

■ మన జీవితం అనేది మనకోసం మాత్రమే కాదు. కుటుంబం, బంధుమిత్రులు అంటూ మన చుట్టూవున్న వారందరికీ చెందినది. మనలను ముఖ్యమైన వ్యక్తిగా చూస్తోన్నవారందరినీ మనం కూడ శ్రద్ధాభక్తులతో చూసుకోవాలి.

■ ఒక్కొక్కరోజు మనకు ఒక వినూత్న అనుభవాన్ని అందించ వచ్చు. ఆరోజు సంతృప్తికరంగా జీవించలేకపోయినట్ల యితే, మనం దేనిని కోల్పోతున్నామనే విషయాన్ని మనమే తెలుసు కోలేమనేది నిజం.

■ మన జీవితాన్ని మనమే రూపుదిద్దు కుంటున్నాము. దానిని ఓ అందమైనదిగా, ప్రశాంతతో కూడినదిగా సంతోషానందాలతో నిండిపోయేవిధంగా రూపుదిద్దుకోవడము అనేది మన బాధ్యత.

■ కొన్ని కొన్ని దారుణ మైన అనుభవాలనేవి మన మనస్సులో నిరంతర గాయాలను ఏర్పరచి వెళ్ళిపోయివుండొచ్చు. కానీ, అటువంటి దారుణమైన సమయాలలో కొంతమంది మనకు అండదండలుగా ఉండేందుకు ముందుకొస్తుంటారు. వారి యొక్క సాయాలను స్వీకరించండి. అదేవిధంగా ఎదుటివారికి సాయపడే వ్యక్తిగా ఉండేందుకు మీరు ప్రయత్నించండి.


■ సమస్యలను ఎదుర్కొని, వాటిని అధిగమించినప్పుడే మనం ఎంతటి బలాన్ని కలిగిన వ్యక్తులమనే విషయం మనకు అవగత మవుతుంటుంది. జీవితంలో మనలను తలక్రిందులు చేసేందుకు సవాళ్ళు ఎదురుపడటం లేదు. మన బలాన్ని గురించి మనం తెలుసు కునేందుకే ఆ యా సవాళ్ళు సాయపడుతుంటాయి.

■ మన గురించి మనకే తెలియని పలు విషయాలను అప్పు డప్పుడు అర్థం చేసుకున్నప్పుడే మనం జీవితం యొక్క పోకడను తెలుసుకుంటుంటాము.

■ అద్దంలో మన వదనాన్ని చూసుకుంటున్నప్పుడు, విరక్తి భావన లేక ఆత్మన్యూనతా భావం ఏర్పడకూడదు. మన కళ్ళల్లో ప్రేమాభి మానాలు, సంతోషానందాలు వ్యక్తమైనప్పుడే, మనం పరిపూర్ణమైన జీవితాన్ని జీవిస్తున్నామని అర్థం.

■ జీవితపర్యంతం ఎవరినైనా, దేనినైనా, చక్కగా అభిమానిస్తూనే ఉండండి. ఆవిధంగా అభిమానిస్తుండటమే మీ జీవితాన్ని అర్థవంత మైనదిగా మార్చేస్తుంటుంది.

■ మీ జీవితానికి సాయపడే ఒక విషయాన్ని 'కుదరదు' అని అలసటతో వదలి వేయడానికి వేయిన్నొక్క కారణాలు ఉండవచ్చు. అయితే 'కుదురుతుంది' అనే నమ్మకంతో దానిని చేయండి. అద్భు తాలు ఏమైనా జరుగవచ్చు అనే విషయాన్ని విశ్వ సించండి. అలాటి నమ్మకమే మిమ్ము లను విజయశిఖరం వైపుకు తీసుకెళుతుండే కారణమని మనఃపూర్వకముగా విశ్వసించండి. ●



ఆహార పదార్థాలను నిలువ చేసే సంస్థలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్నాడు ఓ యువకుడు. శీతలీకరణం చేస్తోన్న చోట ఏమైనా లోపాలు ఏర్పడినట్లయితే, అక్కడికి వెళ్ళి బాగుచేయడమే అతని యొక్క పని. కొన్ని నిముషాలు ఆలస్యం అయినట్లయితే, ఆహార పదార్థాలు చెడిపోయి, వ్యర్థాలుగా మారిపోతాయి కాబట్టి, ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా సమస్య మొదలైనట్లయితే, అతను ఉన్నచోట హెచ్చరిక గంట (అలారమ్) మ్రోగుతుంది. వెంటనే పరుగులు పెడుతూ బాగుచేయాలి.

ఒకరోజు సాయంత్రం పని ముగుస్తోన్న సమయంలో అకస్మాత్తుగా ఒక యూనిట్‌లో సమస్య. వేగాతివేగంగా పరుగులు పెట్టాడు. దానిని బాగుచేసి, శీతలీకరణ యంత్రం పని చేయడం మొదలు పెట్టినప్పుడు, పనివేళ ముగిసిపోయి పది నిముషాలకు పైగా అయినది. సమస్యను పరిష్కరించామనే ఆత్మతృప్తితో అతను బయటపడేందుకు బయలుదేరాడు; అయినప్పటికీ కుదరలేదు.

ఆ సంస్థ నియమనిబంధనల ప్రకారం, అందరూ పనివేళలు ముగియగానే, గిడ్డంగుల తలుపులన్నీ వాటంతటకు అవే మూసుకుపోతాయి. లోపలున్న వస్తువులు దొంగిలించబడకుండా ఉండేందుకు ఈ పద్ధతి. ఆవిధముగా అతను ఉన్న గిడ్డంగి తలుపులు మూసుకుపోయాయి. విద్యుత్ దీపాలు కూడ వాటంతటకు అవే ఆరిపోయాయి. అతనికి ఈ విషయాన్ని గురించి తెలిసినప్పటికీ, పనిలో మునిగిపోవడం వలన ఆ విషయాన్ని పట్టించుకోలేదు. ఇప్పుడు అతను లోపలి నుంచి తలుపులను తెరిచేందుకు కుదరదు. లోపల చరవాణి సౌకర్యం లేదు. చరవాణిని కార్యాలయంలోకి తీసుకొచ్చేందుకు అనుమతి లేకపోవడం వలన చరవాణి పరికరాన్ని తీసుకునిరాలేదు. ఇక, ఉదయాన్నే మాత్రమే తలుపులను తెరుస్తారు.



అతనికి భయంతో గుండె దడదడలాడసాగింది. ఇప్పుడతను ప్రాణాన్ని రక్షించుకునేందుకు ఒకే ఒక మార్గం. బయటనున్న కాపలాదారుడు, ఆ తలుపు తాళాన్ని తీసి, తలుపును తెరవాలి. లేకపోతే ఆ గిడ్డంగిలోని పెద్ద పెద్ద శీతలీకరణ యంత్రాల వలన చలితో మంచు ముద్దలాగ మారిపోయి చనిపోవలసినదే. గజగజ వణికిస్తోన్న ఆ చలిలో, అతను అధికపక్షం ఒక గంటకుపైగా ఉండలేడు. గాలి, కాంతి లేని ఆ గిడ్డంగిలో మంచుసమాధి! భీతిల్లిపోయిన అతను సకలదేవతలను ప్రార్థిస్తూ, నమ్మకాన్ని కోల్పోయి నేలపై పడిపోయాడు.

అయితే, అరగంట తరువాత, ఆ గిడ్డంగి తలుపు వేగంగా తెరుస్తోన్న శబ్దం వినిపించింది. ఆశ్చర్యంతో అతను అటువైపు చూశాడు. ఆ సంస్థ కాపలాదారులలో ఒకతను, తన చేతుల్లో కరదీపిక (టార్చ్‌లైట్)తో లోపలకువచ్చాడు. ఇతను చేతులను ఆడించగానే, ఆ కాపలాదారుడు పరుగులు పెట్టుకుంటూ వచ్చి, ఇతడి చేతులను పట్టుకుని పైకిలేపి, బయటకు తీసుకొచ్చాడు.

బయటకు చేరుకోగానే, అతను మామూలు స్థితికి వచ్చేందుకు కొన్ని నిముషాల సమయం పట్టింది. ఆ కాపలాదారునికి రెండు చేతులను జోడించి నమస్కరిస్తూ, కృతజ్ఞతలను తెలియజేసిన అతను, ''నేను లోపల ఇరుక్కుపోయిన విషయం నీకు ఎలాగ తెలిసింది? నన్నెలాగ కాపాడావు?''అని అడిగాడు.

అందుకు ఆ కాపలాదారుడు, ''అందుకు మీ మంచితనమే కారణం''అని చెప్పి కొనసాగించాడు, ''ఈ సంస్థలో వందమందికి పైగా పనులను చేస్తున్నారు. బయటిద్వారం దగ్గర రోజంతా కాపలా వుంటున్న ఒక కాపలాదారుడు కూడ ఒక మనిషే కదా అంటూ వేరే ఎవ్వరూ భావించలేదు. మీరు మాత్రమే ఉదయాన్నే కార్యాలయంలోకి వెళ్తున్నప్పుడు బయటి ద్వారం దగ్గరున్న మాకు 'గుడ్‌మార్నింగ్' చెబుతుంటారు. సాయంత్రం పనులను ముగించి ఇంటికి వెళుతున్నప్పుడు 'బై' అని చెబుతుంటారు. ఈరోజు ప్రొద్దుటనుంచి నేనే డ్యూటీలో ఉన్నాను. పొద్దున్నే మీరు కార్యాలయానికి వచ్చిన సంగతి తెలుసు. అయితే సాయంత్రము మిమ్మల్ని చూడలేదు. అందుకే నా మనస్సులో సందేహము తలెత్తింది. ఒకవేళ మీరు లోపలే ఇరుక్కుపోయారా? అనే సందేహం కలిగింది. అందుకే లోపలకు వచ్చాను. ఆ దేవుడి దయ, మిమ్మల్ని కాపాడగలిగాను''అని చెప్పాడు.

పెద్దగా పరిచయం లేకపోయినప్పటికీ, రోజూ ఎదురుపడుతోన్న వ్యక్తులకు 'నమస్కారం'చేయడం వలన, భవిష్యత్తులో తను ప్రాణగండము నుంచి తప్పించుకోగలమనే విషయాన్ని గురించి అతని మనస్సులో ఎటువంటి ఆలోచన లేదు. ఒక క్షమాపణ, ఒక నమస్కారం, ఒక హలో... ఇందుకు ఒక్క పైసాను కూడ ఖర్చు చేయవలసిన అవసరం లేదు. మీరు గౌరవాన్ని అందించినవైపు నుంచి



# గౌరవిస్తూ గౌరవాన్ని పొందుదాం!



తిరిగి గౌరవాన్ని పొందుతుంటారు. ఏదో ఒకరోజు వారి జీవితాలలో ఇటువంటి అద్భుతాలు జరుగుతుంటాయి. బంధుమిత్రుల దగ్గర నుంచి మాత్రమే కాదు...వీధుల్లో, రైల్లో, బస్సుల్లో కొత్తగా చూస్తున్న వ్యక్తులతో గౌరవప్రదంగా ప్రవర్తించడం ద్వారా జీవనపయనం తీయ దనంగా మారిపోతుంటుంది.

జీవితం ఎక్కువ సమస్యల సంగమం అని మీరు భావించినట్ల యితే, సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా మిమ్మల్ని మీరు రూపొం దించుకోవాలి. మీకు ఎదురవుతుండే సమస్యలను పరిష్కరించడమే మీ జీవితానికి ప్రధాన కారణం.

జీవితం సంతోషానందాల సంగమమని మీరు భావించినట్లయితే, సంతోషానందాలతో జీవించేందుకే మీరు పుట్టారనే విషయాన్ని గ్రహించి, ఆవిధంగానే జీవించేందుకు ప్రయత్నించాలి. 'ఏదో సాధిం చేందుకే ఈ జీవితం నాకు అనుగ్రహించబడింది' అని మీరు భావించి నట్లయితే, ఆ లక్ష్యం దిశగా మీ జీవనపయనం ముందుకు వెళ్ళాలి.


ఒక ప్రముఖ వైద్యుడు ఉన్నాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిరు పేదలకు వైద్యసేవలను అందించడంలో తృప్తిచెందుతుంటాడు. గొప్ప హృద్రోగ వైద్య నిపుణునిగా పేరుప్రఖ్యాతులను పొందాడు. ఒకసారి గుండెపోటుతో ప్రాణానికి పోరాడుతూ ఆసుపత్రికి తీసుకుని రాబడిన ఒక ఆటోడ్రైవర్‌కు అత్యవసర చికిత్సను చేసి కాపాడాడు. మరుజన్మను పొందిన సదరు ఆటోడ్రైవర్ ఇంటికి వెళ్తున్నప్పుడు, ఆ వైద్యునికి చేతులెత్తి నమస్కరించి, ''దేవుడిలాగ నన్ను కాపాడారు డాక్టర్. ఎప్పుడైనా నా ప్రాణాలను పణంగా పెట్టి అయినాసరే, మిమ్మల్ని కాపాడతాను డాక్టర్'' అని చెబుతూ వెళ్ళిపోయాడు. ''ఏంటిది? ఇతను విభిన్నమైన వాగ్దానాన్ని చేస్తున్నాడు'' అని నవ్వుకున్నాడు.

కొన్నినెలల తరువాత ఆ నగరంలో పెద్ద గొడవలు. పొరుగూరుకు వెళ్ళి ఇంటికి తిరిగివస్తోన్న ఆ వైద్యునికి ఊర్లోని గొడవల గురించి తెలి యదు. కారులో వస్తోన్న ఆ వైద్యుడిని ఒక గుంపు చుట్టుముట్టింది. ఆ వైద్యుడు వేరే జాతికి చెందిన వ్యక్తిగా తెలుసుకుని, ఆయుధాలతో సదరు వైద్యుడిని చుట్టుముట్టారు. తనకు ఈ గుంపు చేతుల్లో మరణం తథ్యమని ఆ వైద్యుడు భావిస్తోన్న తరుణంలో, ఎక్కడ్నుంచో ఒకతను పరుగులు పెట్టుకుంటూ వచ్చాడు. ఆ గుంపును కేకలు పెడుతూ అక్క డ్నుంచి తరిమివేశాడు. ఆ గుంపులో కొంతమంది అతడిని కొట్టేందుకు దూసుకొచ్చినప్పటికీ, అతను ఏమాత్రం భయపడలేదు. వాళ్ళను తరుమగొట్టాడు. తన ప్రాణాలను పణంగా పెట్టి, సదరు వైద్యుడిని కాపాడి, ఆయనను ఇంటిదాకా విడిచిపెట్టాడు. ఇంతకీ అతను, గుండె పోటుతో వచ్చి, సదరు వైద్యుని దగ్గర చికిత్సను పొందినఆటోడ్రైవర్. చికిత్స సమయంలో ఆటోడ్రైవర్‌కు ఆ వైద్యుడు దేవుడిలాగ కనిపిం చాడు, ఇప్పుడు ఆ డాక్టర్‌కు ఆటోడ్రైవర్ దేవుడిలాగ కనిపించాడు.

దేవునిలాగ మారేందుకు, దేవుడిని అర్థం చేసుకునేందుకు తగిన అవకాశాన్ని పొందండి!


RAMRAJ

## ఠాగూర్‌ను విమర్శించిన కవులు!



రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రారంభదశలో వ్రాసిన కవితలను బెంగాలీ సాహిత్య విమర్శకులు ఏమంత త్వరగా అంగీకరించలేదు. 'బాగా డబ్బులు ఉండటం వలన, కవితలు వ్రాసి, పుస్తకాలుగా ముద్రించుకుంటున్నాడు'అంటూ హేళన చేస్తూ మాట్లాడుకుంటుండేవారు. ఆయన వ్రాసిన కవితలను 'ఏవిధంగా కవితలు వ్రాయకూడదు' అని చెప్పేందుకు తగిన ఉదాహరణలుగా ప్రొఫెసర్స్ - తమ విద్యార్థినీవిద్యార్థులకు చెబుతుండేవారు. రవీంద్రనాథ్ ఠాగూర్ అటువంటి దారుణమైన అవమానాలను ఎదుర్కొన్నాడు.

అయితే అటువంటి విమర్శలే ఆయనను మరింతగా బలపరిచాయి. తమ కవితలను మరింతగా మెరుగుపరిచి వ్రాయడాన్ని అలవాటు చేసుకున్నాడు. సాహిత్య విభాగంలో మొట్టమొదటి నోబెల్ బహుమతిని పొందిన భారతీయుడు అనే గౌరవాన్ని అందుకున్నాడు. భారతదేశంలోనే కాకుండా బంగ్లాదేశ్‌లో కూడ ఆయన వ్రాసిన పాటలే జాతీయగీతాలుగా ప్రతిధ్వనిస్తున్నాయి.

## పన్నులే కారణం!

బిల్‌నైట్ అనే అమెరికన్ యువకుడు, తన చదువు ముగించ గానే ఓ అమెరికన్ సంస్థకు ఒక వ్యాపార పథకాన్ని వ్రాసి పంపిం చాడు. ఆ పథకాన్ని నిరాకరించిన ఆ సంస్థ, అతనికి ఉద్యోగాన్ని ఇచ్చేందుకు కూడ అంగీకరించలేదు. ''నువ్వు చాలా బిడియస్తుడవు. నువ్వు వ్యాపారానికి పనికిరావు''అని చెప్పింది.




తదనంతరం, ఆ యువకుడు కొంత డబ్బును కూడబెట్టుకుని, జపాన్ దేశానికి వెళ్ళాడు. అప్పుడు జపాన్ దేశములో టైగర్ అనే బూట్లను తయారుచేసే సంస్థ ఉన్నది. క్రీడాకారులకు బూట్లను తయారుచేయడంలో ప్రపంచ ప్రసిద్ధి పొందిన సంస్థ. ఆ సంస్థకు వెళ్ళి, 15 జతల బూట్లను ఆర్డర్ చేసి, ఆ సంస్థ ఉత్పత్తులను అమెరికాలో విక్రయించేందుకు సంప్రదింపులు జరిపాడు.

బ్లూ రిబ్బన్ స్పోర్ట్స్ అనే దుకాణాన్ని ప్రారంభించాడు. ప్రారంభ దశలో పెద్దగా లాభాలు లేవు. అయితే 10 సంవత్సరాలలో ఆ దుకాణ ములో 45 మంది ఉద్యోగులు పనులను చేసే స్థాయికి ఎదిగింది. తమ సంస్థ పేరును చిన్నదిగా, అందమైనదిగా మార్చాలనే ఆలోచన ఆయన మనస్సులో తలెత్తింది. ఒకతను 'నైక్' అనే పేరును ప్రతి పాదించాడు. ఆ పేరు పెద్దగా నచ్చకపోయినప్పటికీ, ఆ పేరునే తమ సంస్థ పేరుగా మార్చేశాడు బిల్ నైట్.

ఆ సమయంలో అతనికి ఒక పెద్ద సమస్య ఎదురైంది. జపాన్ నుంచి దిగుమతి చేస్తున్నప్పుడు, అందుకు తగిన పన్నును సరిగ్గా చెల్లించడం లేదని అమెరికన్ ప్రభుత్వం అతనిపై నిందారోపణ చేసింది. సుమారు 200 కోట్ల రూపాయలు పన్ను చెల్లించవలసినదిగా నోటీసును పంపించింది. ఆ సమస్యను తట్టుకునేందుకు వేరే మార్గం తెలియకపోవడంతో, అమెరికాలోనే బూట్లను ఉత్పత్తి చేయడం మొదలుపెట్టాడు బిల్‌నైట్. అతని సంస్థ అభివృద్ధికి నైక్ బూట్లే కారణం. ఈరోజు నైక్ సంస్థ ప్రపంచస్థాయిలో ఆటలకు సంబంధించిన పరి కరాలను ఉత్పత్తి చేసే సంస్థలలో అగ్రగామి సంస్థ. ఆ సంస్థలో 56 వేల మంది పనులను చేస్తున్నారు. ప్రపంచంలో ఆటలకు సంబంధిం చిన టాప్ 25 ఐశ్వర్యవంతులలో బిల్‌నైట్ పేరు కూడ ఉంది.

ఆయనకు నచ్చిన పని దొరికివుంటే, పన్ను చెల్లించమని నోటీసు రాకపోయివున్నట్లయితే, ఈరోజు 'నైక్'అనే సంస్థే ఉండేది కాదు.

## శక్తిని అందించిన మార్పు!



ఒక దూరదర్శన్ కేంద్రంలో సాయంత్రంపూట వార్తలు చదివే ఉద్ఘోషకురాలిగా ఓప్రా విన్‌ఫ్రే పని చేస్తుండేది. వార్తలను వేగంగా చదవకుండా, భావోద్వేగంతో చదువుతున్నదనే ఆరోపణతో ఆ పనిని నిర్వహించేందుకు అనుమతించని సదరు సంస్థ, ఆమెను పగటిపూట ఒక కార్యక్రమానికి మార్చేసింది. మీడియాలో పగటిపూట కార్యక్రమానికి ఒకరిని నియమించడమనేది అవమానకరమైన విషయం. తత్ఫలితంగా ఆమె ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్ళిపోతుందని చాలామంది భావించారు.

వేదనలో మునిగిపోయినప్పటికీ, ఆ పగటిపూట కార్యక్రమాన్ని మనఃస్ఫూర్తిగా చేయడం ప్రారంభించింది ఓప్రా విన్‌ఫ్రే. ఆ కార్యక్రమంలో పలువురు పాల్గొని, ఆమెతో ఎటువంటి అరమరికలు లేకుండా మాట్లాడసాగారు. ఆ కార్యక్రమం ప్రపంచములో చాలామంది ప్రేక్షకులు చూస్తుండే కార్యక్రమంలాగ మారిపోయింది. ఇవాళ ఓప్రా విన్‌ఫ్రే పేరు, అమెరికా దేశములో మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తముగా అందరికీ తెలిసిన పేరుగా ప్రఖ్యాతి చెందింది.

## చిన్నారుల హీరో!



'ఇతనికి కల్పనాశక్తి లేదు. ఇతను మంచి ఐడియాలను చెప్పలేకపోతున్నాడు' అనే ఆరోపణలతో పత్రికలోని ఉద్యోగం నుంచి తొలగించబడ్డాడు వాల్ట్‌డిస్నీ. ఆ తరువాత ఒక యానిమేషన్ స్టూడియోను ప్రారంభించి, చలనచిత్రాన్ని తయారు చేసేందుకు రంగంలోకి దిగాడు. అప్పుల సమస్యలతో ఆ సంస్థే దివాలా తీసింది. ఆవిధంగా అతని కష్టాలు కొనసాగుతూనేవుండేవి.

ఆ తదనంతరం, తన సోదరునికి శస్త్రచికిత్స చేయించాల్సినందువలన కేలిఫోర్నియా చేరుకున్న డిస్నీ, హాలీవుడ్‌లో అవకాశాల కోసం ప్రయత్నించాడు. అతను నిర్మించిన మొదటి యానిమేషన్ చిత్రాన్ని ఎవ్వరూ కొనలేదు. కొన్ని సంవత్సరాల తరువాత, ఆ చలనచిత్రం విడుదలైనప్పుడు, అది పిల్లలకు చాలా బాగా నచ్చింది. ఆ తరువాత అతను రూపొందించిన మిక్కీమౌస్ ప్రపంచ ప్రసిద్ధి చెందింది. 22 ఆస్కార్ అవార్డులను పొందిన వ్యక్తిగా అతని సాధనను ఎవ్వరూ అధిగమించలేకపోయారు. ఆయన రూపొందించిన డిస్నీ థీమ్‌పార్క్‌లు, ఆయన యొక్క కల్పనాశక్తికి ప్రత్యక్షసాక్ష్యాలు.

## గెంటివేయడం వలన గెలిచిన వ్యక్తి!



అమెరికా, న్యూయార్క్ నగరానికి చెందిన మైఖేల్ బ్లూమ్ బెర్గ్ అనే వ్యక్తి, తన స్నేహితులతో కలసి ఒక పెట్టుబడి బ్యాంకును నిర్వహించాడు. సిటీబ్యాంక్, ఆ చిన్న బ్యాంకును కొనుక్కుంది. వెంటనే, మొదటిపనిగా బ్లూమ్ బెర్గ్‌ను పని నుంచి తొలగించింది. అక్కడ్నుంచి బయటపడిన బ్లూమ్ బెర్గ్ సొంతగా పెట్టుబడి సంస్థను స్థాపించాడు. కాలగమనంలో అది సిటీ గ్రూప్‌కంటే పెద్దదిగా ఎదిగింది.

బ్లూమ్‌బెర్గ్ అనే ఆయన సంస్థ యొక్క సేవలను ఉపయోగించని పెట్టుబడిదారులంటూ అమెరికాలో లేరన్నది నిజం. ప్రస్తుతం ఆయన, ప్రపంచ ఐశ్వర్యవంతుల పట్టికలో 12వ స్థానంలో ఉన్నాడు. ఒకవేళ బ్లూమ్ బెర్గ్ పని నుంచి గెంటివేయబడకుండా ఉన్నట్లయితే, ఆయన సిటీ గ్రూప్ అధికారిగా విధులను నిర్వహించి, పదవీ విరమణ పొందడం జరిగేది. ప్రపంచ ఐశ్వర్యవంతుల పట్టికలో ఆయన పేరు ఉండేది కాదు.


RAMRAJ

# మనసారా వేడుక చేసుకుందాం దీపావళి!



కాలగమనానికి తగినట్లుగా మనలను మనం నూతనముగా మార్చేసుకోవడమనేది అత్యంతావశ్యకం. లేకపోతే, మనకు, మన పిల్లలకు మధ్య తరాల అంతరం అధికమవుతుంటుంది. అదే సమయంలో మన పారంపర్య గొప్పదనాలను ఈ మార్పులు మ్రింగి వేయకుండా తగిన జాగ్రత్తలను పాటిస్తుండాలి. తరువాతి తరాలకు దాని యొక్క ప్రాముఖ్యతను గురించి విశదీకరించడమనేది అత్యంతావశ్యకం. మన పండుగలు, మన పారంపర్యం యొక్క గుర్తింపు చిహ్నాలు. ఆ చిహ్నాలను అలక్ష్యం చేయరాదు.

'దేనికీ తగిన సమయం లేదు' అని పరుగులు పెడుతోన్న నేటి కాలంలో, పండుగలు మనలను నిలిపి విశ్రాంతిని కల్పిస్తున్నాయి. పరుగు పందెంలో వేగంగా పరుగులు పెడితేనే విజయం లభిస్తుంది. కానీ, మానవ జీవితం కేవలం పందెము కాదు. వేడుకలే జీవితాలను తీయదనంగా మార్చేస్తుంటాయి. పండుగలు ప్రత్యేకించిన కొంత మంది వ్యక్తులకు మాత్రమే సంతోషాన్ని అందించడం లేదు. సమాజంలోనున్న ఒక్కొక్కరికి సంతోషానందాలను అందిస్తున్నాయి.

మన పండుగలలో దీపావళి ప్రత్యేకమైనది. పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ సంతోషానందాలలో ముంచేస్తుండే పండుగ దీపావళి. 'మన ఇళ్ళల్లో మంచి యొక్క దివ్యకాంతులు ప్రకాశిస్తుంటాయి' అనే నమ్మకాన్ని ఏర్పరుస్తుంటుంది దీపావళి పండుగ.

'దీపం' అంటే 'జ్యోతి స్వరూపం.' 'ఆవళి' అంటే 'వరుస.' దీపావళి రోజున దీపాలను వరుసగా వెలిగించి, అలంకరణ చేసి, చీకటిగానున్న ఇంటిని ప్రకాశవంతంగా వెలుగులీనేవిధముగా చేస్తుంటారు. ఒక్కొక్కరి మనస్సులో కొంచెం చీకటి ఉంది. అహం, ఈర్ష్య, కోపం వంటి చెడు లక్షణాలన్నీ భస్మమైపోవాలి. జ్ఞానం అనే దీపపుకాంతితో మనస్సులో తిష్ఠవేసివున్న అజ్ఞానమనే చీకటిని పారద్రోలడమే దీపావళి యొక్క తత్త్వం. ఇంటి నిండుగా దీపాలను వెలిగించి, ప్రకాశవంతంగా మార్చేసి, మనస్సును మాత్రం చీకిటిలో ఉంచేయకూడదు. ఆవిధంగా చీకటిలో ఉంచేసేదానికి దానికి పేరు దీపావళి కాదు. మనస్సులోని వ్యర్థాలను తొలగించి, మనస్సులో దీపాన్ని వెలిగించడమే దీపావళి.

మన మనస్సుకు చక్కగా స్వచ్ఛతను అందించేందుకే టపాసులను కాల్చుతున్నాము. చెప్పాలంటే, కొన్ని వస్తువులను ధ్వంసం చేసేందుకు వాటిని నిప్పుతో రగిలించి కాల్చివేస్తుంటాము కదా? అదేవిధముగా మన మనస్సులోనున్న చెడుభావనలను టపాసులను కాల్చివేసినట్లుగా కాల్చివేయాలనే విషయాన్ని తెలియజేసేందుకే టపాసులను కాల్చుతున్నాము.


దీపావళిరోజు ప్రాతఃకాలాన్నే తలస్నానం చేయడాన్ని 'గంగాస్నానం' అని పిలువడానికి వెనుకనున్న కారణంఅదే. ఆరోజు మనం తలస్నానం చేయడం వలన స్వచ్ఛతను పొందుతున్నాము. శరీరాన్ని శుభ్రపరుచుకున్నట్లుగా మనస్సు కూడ స్వచ్ఛతను పొందుతుండటం వలన దానిని 'గంగాస్నానం' అని అంటున్నాము.

'దీపావళి పండుగ రోజున మనం ఉపయోగించే నూనెలో లక్ష్మీదేవి, సీకాయలో సరస్వతీదేవి, గంధంలో భూదేవి, కుంకుమలో గౌరీదేవి, పువ్వులలో మోహినిలు, నీటిలో గంగ, నూతన వస్త్రాలలో శ్రీమహావిష్ణు, తీయనైన మందులలో ధన్వంతరి, తీపి పదార్థాలలో అమృతం, దీపంలో పరమాత్మ, నిప్పుజ్వాలలో జీవాత్మ ఉంటూ మనలను ఆశీర్వదిస్తున్నారు. మన కుటుంబాన్ని చీకటి నుంచి వెలుగువైపుకు నడిపిస్తున్నారు' అంటూ మన సనాతన ధర్మం విడమరిచి చెబుతోంది.

ధనిక - పేద తారతమ్యాలు లేకుండా, పిల్లలు - పెద్దలు అనే భేదాలు లేకుండా, దీపావళి పండుగ అంటేనే అందరి మనస్సులలో అమితోత్సాహం. నూతన వస్త్రాలను ధరించి, తీపి పదార్థాలను చేసుకుని, టపాసులను పేల్చుతూ, బంధుమిత్రులతో కలగలసిపోయి దీపావళి పండుగను కోలాహలంగా వేడుక చేసుకుందాము. ఈ దీపావళి పండుగరోజు మనలోనున్న అజ్ఞానాన్ని పారద్రోలి, విజ్ఞాన సంపదతో మన జీవితాలను ఆనందమయం చేస్తుంది.



Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 & Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL




SUKRA SUPER FINE COTTON VESTS | RISE-UP Premium Banians | ROMEX BANIANS | BRIEF | TRUNKS | COMPACT PREMIUM COTTON RIB VESTS | Breeze Eye Let Vests | WinStripe STRIPED BANIANS | ARCHERY Gym Vest | ACOSTE BANIANS | BRIEF | TRUNKS

suriya RICH COTTON BRIEF | udaya RICH COTTON BRIEF | minar FINE COTTON BRIEF | merc MERCERISED BRIEF | target FINE TRUNKS | softex FINE TRUNKS | imaxs RIB TRUNKS | ARROW RIB TRUNKS | VINTRACK FINE TRUNKS

Available @ Ramraj Showrooms & All leading textile shops | Shop online @ www.ramrajcotton.in

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-10-2024. Posted at Tirupur BPC on 5th of every month.

